కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 17, జూన్ 2025 | 16 పేజీలు

# లాభ సాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

ఎమ్మెల్యే కవ్వంపెల్లి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

16వ పేజీలో...



# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

16వ పేజీలో...

# హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్సీ కవిత



16వ పేజీలో...

ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ
సామాన్య ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త తెలుగు
జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా
యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి,
మా యొక్క ఆర్థిక శుభాకాంక్షలు....
శ్రీరామ కన్స్ట్రక్షన్స్ అండ్ బిల్డర్స్ - వరంగల్




ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ
సామాన్య ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త తెలుగు
జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా
యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి,
మా యొక్క ఆర్థిక శుభాకాంక్షలు....
జగిత్యాల రామ్ బజార్ ప్రజలు, జగిత్యాల జిల్లా.

ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ
సామాన్య ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త తెలుగు
జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా
యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి,
మా యొక్క ఆర్థిక శుభాకాంక్షలు....
అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ - రాయికల్

ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ
సామాన్య ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త తెలుగు
జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా
యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి,
మా యొక్క ఆర్థిక శుభాకాంక్షలు....
వెల్కటూర్ మండల, గ్రామాల ప్రజలు జగిత్యాల జిల్లా

ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ
సామాన్య ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త తెలుగు
జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా
యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి,
మా యొక్క ఆర్థిక శుభాకాంక్షలు....
ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ - రాయికల్



# జిల్లా అధికారుల సమన్వయంతో పని చేయాలి

■ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగిత్యాల జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కలెక్టర్ గా సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించి సోమవారానికి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో కలెక్టర్ సత్యప్రసాద్ కు జిల్లా ఉన్నత అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు, అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, జిల్లాలో అధికారుల సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పరదర్శకంగా అమలు చేస్తున్నామని అన్నారు భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో అధికారులు పని చేయాలన్నారు. సమన్వయము తో అధికారులతో పని చేయాలన్నారు ప్రజల కు సేవ చేయడం అనేది ప్రభుత్వ అధికారుల ప్రధాన కర్తవ్యం అని మనవీయ కోణం లో అధికారులు పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచన చేశారు అదనపు కలెక్టర్ బి లత తన మెలకువలు, త్రికరణ శుద్ధి, ఏకాగ్రత, ప్రతి పనిలోనూ నిర్దిష్టంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడంలో కలెక్టర్ కనబడిచిన ప్రతిభ కారణంగానే జిల్లా అభివృద్ధి పథంలో వెళుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిపిఓ మదన్ మోహన్, ఇండస్ట్రియల్ ఎం.జి యాదగిరి కలెక్టరేట్ ఏవో హకీమ్ పాల్గొన్నారు.

## రేణుశ్రీ మృతి కేసులో పోలీసుల చర్య

**- భర్త, అత్తమామలు అరెస్టు..... రిమాండ్ కు తరలింపు...**

**- సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో జూన్ 13, 2025న దార్ల రేణుశ్రీ అనే వివాహిత నీటి సంపులో పడి మరణించింది. ఈ విషయంలో తండ్రి కుక్కల భద్రయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలు రేణుశ్రీని పిల్లలు పుట్టకపోవడంతో భర్త దార్ల ఉదయ్, అత్తమామలు దార్ల కోమల, ఐలయ్యలు వేధింపులకు గురి చేశారని ఆరోపణలు వచ్చాయి. అట్టి వేధింపులు భరించలేక మృతురాలు తన అత్తగారింట్లోని ఆవరణలో గల నీటి సంపులో పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితులు అయిన భర్త ఉదయ్, అత్తమామలు కోమల, ఐలయ్యలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## ఈనెల 18న మండల స్థాయి ఎంపిక పోటీలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం పోటీలు ఈనెల 18న హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజురాబాద్ ఎంఆర్సీ లో ఎంపిక పోటీల సన్నద్ధత కోసం వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏదైనా పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ సెప్టెంబర్ 1, 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు పోటీలలో పాల్గొనాలని అన్నారు. ఈ పోటీల కోసం గతంలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు లాగిన్ అయినటువంటి రిజిస్ట్రేషన్ ఫామ్, నాలుగో తరగతి చదువుతున్న బోనఫైడ్ సర్టిఫికెట్, ఐదు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ చిరుత శ్రీనివాస్ ని కలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. ప్రవీణ్ కుమార్, చిరుత శ్రీనివాస్, కే. రేణుక, డి. సత్యానందం, టి. భాగ్యలక్ష్మి, ఎస్. అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## గాలిపల్లిలో బిజెపి మండల స్థాయి సంకల్ప సభ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండల కన్వీనర్ సంతోష్ ఆధ్వర్యంలో మండలములోని గాలిపెల్లిలో సోమవారం బిజెపి సంకల్ప సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్, కార్యక్రమ ఇంచార్జీ అడిచర్ల రాజు హాజరై మాట్లాడారు. 2014 నుండి ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా బలపడిందన్నారు. ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని సూచించారు. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాలను చేపట్టారని కొనియాడారు. ఆయుష్మాన్ భారత్, జన్ ధన్ యోజన వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేశాయన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు మరియు సిరిసిల్ల శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కే.టి.ఆర్) ఇటీవల ఏ.సీ.బీ కార్యాలయం విచారణకు హాజరైన సందర్భంలో, పార్టీ నాయకులు, శ్రేణులు తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు , మాజీ మంత్రివర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ , బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ఏకమై కే.టి.ఆర్ గారికి మద్దతు ప్రకటించారు.

## సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



పేద ప్రజలకు ముఖ్య మంత్రి సాయనిధి ఎంతో అవసరమని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు1కోటి ఒక లక్ష 8 వేల రూపాయల చెక్కులను బాధితు కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, చల్ల నారాయణ, ఎలక రామస్వామి, మామిడి నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధగోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని వంతడుపుల, ఎర్నాస్ పల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగ పాఠశాలలో విద్యార్థులు లేక మూతబడిన విషయం తెలిసిందే. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా 18మంది విద్యార్థులు అడ్మిషన్ పొందినట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతిరోజు తమ పిల్లలను పాఠశాలకు పంపాలని, విద్యార్థుల అభ్యున్నతికే ఉపాధ్యాయులు పని చేస్తారని సూచించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఉపాధ్యాయుడు అశోక్, అంగన్ వాడి టీచర్ ఐలవ్వ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విచ్చలవిడిగా మందు బాబుల వీరంగం

**◗ కళాశాల ప్రాంగణంలోనే మద్యం పార్టీలు**

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మందు బాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ వీరంగం చేస్తు న్నారు. కొందరు రోడ్లపై తాగుతూ వెళ్తుంటే మరికొందరు యువకులు ధర్మపురి కళాశాల ప్రాంగణంలోని రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ కాళీ సీసాలో అక్కడే వదిలేసి వెళ్తున్నారు. దాంతో కళాశాలలో పనిచేసే స్వీపర్లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు యువకులు మద్యం సేవిస్తూ ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ రోడ్లపై అతివేగంగా వెళ్తుండడంతో తోటి ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మందుబాబుల ఆగడాలను నియంత్రిం చాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతు నేస్తంతో రైతులకు మేలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట గుడిసెల పేట, కొత్తపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వీడియో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం అండగా ఉంటుందని, వ్యవసాయ , అధికారుల శాస్త్ర వేత్తల సూచనలు, మేరకు పంటలను పండించి అధిక దిగుబడులను సాధించే విధంగా రైతులు కృషి చేయాలన్నారు. రైతులకు రైతు భరోసా కింద వానకాలం పంటకు సంబంధించిన రైతు భరోసా డబ్బులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు క్లస్టర్ ల వారిగా రైతులు వీడియో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షి ంచడం జరిగింది, గుల్లకోటలో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారిని సృజన, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీరయ్య అలాగే కొత్తపేట క్లస్టర్ లో ఇన్చార్జి ఎంపీడీవో నరేష్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారిని మోనిక, అలాగే గోడిసెలపేట క్లస్టర్ లో మండల విద్యాధికారి రామచంద్రం వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్, వ్యవసాయదారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు క్లస్టర్ల రైతులు, మండల గ్రామాల నాయకులు, పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి గా నియాకమైన వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయం లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసినజగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వెంట గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఉన్నారు. అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి ్మ పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుంది అని, సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి, సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని కోరగా వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు

◗ నియోజక వర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కల్పిస్తాం

◗ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూర్, తుర్కలమద్దికుంట గ్రామాల్లో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం తుర్కమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు యూనిఫారంలు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, పాఠశాల యాజమాన్యం తదితరులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ స్వరూప, ఎనగందుల ప్రదీప్, అరె సంతోష్, బండారు రామూర్తి, కాలబోనా మహందర్, సంధవేనా రాజేందర్, యెడల్లు శంకర్, కట్కూరి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్, కోలా అనిల్, గర్నేనేని సంపత్ రావు, నారాయణ, ఆంజనేయ రావు, అర్కూటీ సంతోష్, రాజేశం, వీరన్న, రాజయ్య తదితరులున్నారు.



## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



డాక్టర్ తిరుక్కోవేల జితేంద్ర ప్రసాద్ కొండగట్టు ఆలయ ప్రధాన అర్చకులు ఆశీస్సులతో, డా. రఘు చిట్నేని, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్, గీతా సత్సంగ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచి82వ జ్ఞాన యజ్ఞము(హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యానం)గీతా సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షులు చీలమంతుల చత్రపతి పట్టణంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 14 రోజులపాటు హనుమాన్ చాలీసా పై వ్యాఖ్యానం ప్రతిరోజు జరుగుతుందని, హనుమాన్ చాలీసా లోని ప్రతి చౌపాయిలోని శ్లోకాలపై వివరణ ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చత్రపతి మాట్లాడుతూ..హనుమాన్ చాలీసా పారాయణం వల్ల మానసిక శాంతి ,అన్ని రకాల బాధలు తొలగి, ఆ హనుమంతుని దయ లభిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రఘు చిట్నేని, మర్రి భాస్కర్, మహాజన్ హరీష్, గాదె రమేష్, పడిగెల వెంకటేష్, నరేందర్ రెడ్డి, వడ్డేపల్లి శివ, అల్లాడి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## భోధనాభ్యసన సామాగ్రి బోధనను సులభతరం

◗ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




మండలంలోని కోమటి కొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా అభ్యసన అబివృద్ధి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారుచేసిన భోధనాభ్యసన సామాగ్రి (టీచర్ లెర్నింగ్ మెటీరియల్) వివిధ తరగతులలో ఆశించిన అభ్యసన ఫలితాల చార్ధులు ప్రదర్శించి, వీటి గురించి విద్యార్థులకు వివరించారు. ఇట్టి ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు భోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల భోదన సులభతరం చెయ్యడమే కాకుండా, బోధనభ్యాసన సామాగ్రి ద్వారా భోదిస్తే విద్యార్థులు బడి పట్ల ఆకర్షితులై హాజరు శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులచే గత సంవత్సరం వారు చదివిన కథల, పాఠ్య పుస్తకాలు చదివించి బాగా చదివిన వారికి నేను బాగా చదువగలను అనే గుర్తింపు బ్యాడ్జ్ తో అభినందించారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధిక, ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, నర్మదా, రాసూరి రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫలితాలలో ప్రభంజనం..

## ప్రతిభవంతులకు నిలయం అక్షర పాఠశాల

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర పాఠశాల ఫలితాలలో ప్రభంజనం సృష్టిస్తూ ప్రతిభవంతులకు నిలయంగా నిలుస్తుంది. అక్షర పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడటానికి జీవితంలో ఉన్నత స్థానంలో ఎదగడానికి మంచి పునాదులు నిర్మిస్తున్నదని అక్షర పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు. గత పది సంవత్సరాలుగా అక్షర పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు సాధించడం, ఇంజనీరింగ్, ట్రిబుల్ ఐటీ, ఆర్మీ, వైద్యరంగం, ఎం ఎల్ హెచ్ పి, ఇతర రంగాలలో ఉద్యోగాలు సాధించడంతోపాటు ఉన్నత చదువులు చదువుతున్నారని గురుకుల నవోదయ పాఠశాలలో లెక్కకు మించి విద్యార్థిని విద్యార్థులు ఇప్పటివరకు సీట్లు పొందారని తెలిపారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో పాటు మంచి నడవడిక సంస్కృతి సంప్రదాయాలు , కరాటే, యోగ నేర్పిస్తున్నామని మన పండుగల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా నిర్వహిస్తూ పిల్లలకు పండుగల విలువలను తెలియజేస్తున్నామని తెలిపారు. అక్షర పాఠశాలలో సరస్వతి మాత నిలయంగా కొలువై ఉండటంతో ప్రతిరోజు పిల్లలకు సరస్వతి ఆశీస్సులు నిత్యం తోడుగా ఉండి మంచి జ్ఞాన వంతులుగా ఎదుగుతున్నారని, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో కూడా రాణిస్తున్నారని క్రీడలలో జిల్లాస్థాయిలో తమ విద్యార్థిని విద్యార్థులు నిలిచారని తెలిపారు. తమ పాఠశాలకు పంపించే విద్యార్థిని విద్యార్థులు వారు ఏ రంగాల్లో రాణించగలరు అనేది విద్యార్థుల్లో మెలకువలను బట్టి తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులను చదువుతోపాటు, ఆటలలో, సంస్కృతి కార్యక్రమాలలో, మంచి నేర్పారులుగా తయారు చేసేటువంటి ఉన్నత విద్యావంతులైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఉన్నారని, అర్హత కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిలయంగా అక్షర పాఠశాల నిలుస్తుందని విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి లోటు రాకుండా తమ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో ఏదో ఒక రంగంలో ఖచ్చితంగా ఎదగడానికి గ్యారెంటీగా తమ విద్యా సంస్థ నిలుస్తుందని కరస్పాండెంట్ తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో మండలంలో జిల్లాలో ఏ పాఠశాలలో కూడా పొందని ఫలితాలు తమ పాఠశాలలో వచ్చాయని వందకు వందశాతం ఫలితాలు సాధించామని అందులో నుండి 70 శాతం విద్యార్థిని విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం ఒక అక్షర పాఠశాల కే సాధ్యమైందని తెలియజేశారు. తల్లితండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు ప్రతి సంవత్సరం ఉచితంగా అడ్మిషన్స్ ఇస్తున్నామని, చుట్టుప్రక్కల గ్రామాలలో ఎవరైనా అనాథ పిల్లలు ఉంటే తెలియజేయగలరని తమ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో ఉచితంగా విద్యను అందిస్తున్నామని కరస్పండెంట్ పైడి మారుతి తెలిపారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు ఉన్న వెంటనే చర్య తీసుకోవడం, తల్లిదండ్రుల ఆలోచనలు, పాటించడం తమ పాఠశాల ప్రత్యేకత అని తెలిపారు.




# నేరాలు-దారుణాలు

## హత్యా నేరస్తుల అరెస్ట్ రిమాండ్

గంభీరావుపేట: ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట మెండే సతీష్ హత్యా నేరస్థుల ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ సోమవారం తెలిపారు. నేరస్తులైన నర్మల పవన్ కుమార్, భీమయ్య గారి రాజశేఖర్ మరియు మృతుడు మెండే సతీష్ లు ముగ్గురు లింగన్నపేట గ్రామానికి చెందిన వారన్నారు. వీరు ముగ్గురు కలిసి సుతారి పనికి వెళ్లేదని, ఈ క్రమం లో మృతుడు తన అవసరాలకు భీమయ్య గారి రాజశేఖర్ వద్ద డబ్బులు తీసుకుని తిరిగి ఇచ్చే విషయం లో మరియు నేరస్తులు ఇరువురు కూడా ఇన్స్టాగ్రామ్ లో రీల్స్ చేసే వారని తెలిపారు. ఆ విషయంలో ఆ ముగ్గురి మధ్యన పలుమార్లు గొడవలు జరిగినట్లు వివరించారు. శుక్రవారం రాత్రి నేరస్థుడు నర్మల పవన్ కుమార్ మరియు మృతుడు మెండే సతీష్ అను ఇరువురు దావత్ చేసుకుంటునప్పుడు మృతుడు నేరస్థుడు నర్మల పవన్ కుమార్ ను మరియు అంతని సంబంధికుల గురించి అసభ్య కరంగా మాట్లాడినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని నర్మల పవన్ కుమార్ భీమయ్య గారి రాజశేఖర్ తో ఫోన్ లో చెప్పగా సతీష్ ను మనం ఎలాగో వాడిని చంపుదాం అని అనుకున్నాం కదా ఇప్పుడు సమయం దొరికింది అని చెప్పి పవన్ కుమర్ బీర్ బాటిల్ తో సతీష్ తలపై మెడపై కొట్టి హత్య చేసినట్లు వెల్లడించారు. అత్యా నేరస్తుల ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. నేరస్థులను పట్టుకున్న స్థానిక ఎస్సై ప్రేమానందం, ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ మరియు సిబ్బంది లను ఈ సందర్భంగా సీఐ అభినందించారు.

## ఈజీ మని కోసం గంజాయి అక్రమ రవాణా

- 5 కిలోల గంజాయి పట్టివేత

- ముగ్గురి అరెస్ట్ .. కేటిఎం బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న ఎల్ యండీ పోలీసులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు యువకులను ఎల్ ఎం డీ పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేశారు. తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎల్ యం డీ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.... సోమవారం సాయంత్రం ముగ్గురు యువకులు వారి ద్విచక్ర వాహనం పై గంజాయిని తరలుస్తున్నారని పక్కా సమాచారం మేరకు పోలీసులు కొత్తపల్లి వద్ద తనిఖీలు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా ముగ్గురు యువకులు బైక్ పై వెళ్తుండగా వారిని తనఖి చేయగా బ్యాగుల్లో 5కిలోల గంజాయి లభించింది. వారిని విచారించగా వేములవాడ మండలం నాగయ్య పల్లికి చెందిన గుంటి నరేష్, వేములవాడ పట్టణానికి చెందిన కుతాడి భరత్ కుమార్, కోనరావుపేట మండలం మట్టిమల్ల గ్రామానికి చెందిన చెప్యాల సాత్విక్ గా గుర్తించారు. వీరు కొద్ది రోజులుగా గంజాయి తాగుతూ బానిసయ్యారు. గంజాయి అమ్మి ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నాలుగు రోజుల క్రితం ఒడిశా నుండి గంజాయి కొనుగోలు చేసి బైక్స్ పై వస్తుండగా పట్టుకున్నట్లు సీ ఐ తెలిపారు. వారి వద్ద నుండి, 5 కిలోల గంజాయి సీజ్ చేయడంతో పాటుగా కేటిఎం బైక్, మొబైల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి రవాణా పట్ల కఠినంగా ఉంటామని సీఐ సదన్ కుమార్ తెలిపారు. ఎవరైన తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తికు 03 రోజుల జైలు శిక్ష పడిరది. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 9 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా, వారికి 14 వేల రూపాయల జరిమానా విధించారు. రెండవ సారి పట్టుబడిన ఉప్పల నరేష్, అసంపెల్లి నగేష్‌కు 03 రోజుల జైలు శిక్ష విధించారు. కాగా వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

## క్రీడా మైదానం కొరకు 5 ఎకరాల స్థలం మంజూరు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇటీవల జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు క్రీడాకారులు క్రీడా మైదానం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు క్రీడా మైదానం మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు. అందులో భాగంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద క్రీడా మైదానం కొరకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఒక మార్పు అభివృద్ధికి మలుపు



**కోరుట్ల, ప్రభాతవార్త :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ పట్టణంలోని 17,18, 26 వ వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని, వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని, టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అన్నారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్బంగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని గుర్తించామన్నారు. కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలని, మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసు కోవాలన్నారు. పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్ర మించే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడు కోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో రైతులకు అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని పైడిమడుగు, మోహన్ రావుపేట గ్రామాలలో రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ లు మంజూరీ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వానాకాలం రైతు భరోసా నిధుల విడుదల జరుగుతుందని తెలిపారు. మండలంలోని ఐలపూర్, మోహన్ రావు పేట, పైడిమడుగు రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరిగింది. ఐలపూర్ రైతు వేదికలో నోడల్ ఆఫీసర్ ఎంపీవో కృపాకర్, మోహన్ రావు పేట రైతు వేదికలో నోడల్ ఆఫీసర్ ఎంపీడీఓ రామకృష్ణ, పైడిమడుగు రైతు వేదిక నోడల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి నాగమణి , పిఎసిఎస్ ఛైర్మన్ జగన్మోహన్రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాపు రెడ్డి, ఎఈఓస్ రాఘవేంద్ర , నరేష్, శ్రీహరి, ఫమీన, రైతులు పాల్గొన్నారు.



## నూతన మంత్రులను కలిసిన జువ్వాడి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో నూతనంగా మంత్రులుగా నియమింపబడ్డ మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాదులో ని సచివాలయం మంత్రుల నివాస గృహ సముదాయంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మంత్రులు వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాకిటి శ్రీహరి లను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, సైదు గంగాధర్ తదితరులున్నారు

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి...

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోరుట్ల, ప్రభాతవార్త :** పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోర్పడుతుందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు రూ.13 లక్షల 60 వేల 500 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్లలో షార్ట్ సర్క్యూట్ లో గాయపడ్డ యువకులకు పరామర్శన



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో విద్యుత్ శాఖ గురై హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి యువకులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నారు.

# కోరుట్ల వార్త

## ఇంటర్ ఇంప్రూవ్మెంట్ ఫలితాల్లో మాస్ట్రో, పిఆర్బీఎం కళాశాల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఇంప్రూవ్మెంట్ ఫలితాల్లో కోరుట్ల పట్టణంలోని పిఆర్బిఎం, మాస్ట్రో కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మాస్ట్రో కళాశాలకు చెందిన ఎంపీసీలో సుంకరి శృతి 468, బైపీసిలో ఉలిసే సంజన 438, సీఈసీలో ఎంబేరి జాగృతి 495 మార్కులు సాధించగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్ అభినందించారు. పి ఆర్ బి యం కళాశాలకు చెందిన బైపీసీలో భువనేశ్వరి 437, జోయి 437, సిఈసి విభాగంలో అక్షయ 490 శ్రీకాంత్ రెడ్డి 486, ఎంపీసిలో ముజేమిల్ 462 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ షేక్ కోరుట్ల పట్టణ ఇందిరా రోడ్డులో సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ అండ్ సర్వ శ్రీ హెర్బల్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్ మ్యాక్స్ షాపింగ్ నిర్వాహకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన మాజీ జడ్పీటీసీ



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి, సీనియర్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ రాజన్న దర్శనానికి విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ని సోమవారం కలిశారు. నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులను కలిసి ఉమ్మడి మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడి చర్చించారు.

# గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు



**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవె న్స్ డే లో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధి కారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# జగిత్యాల వార్త

## 19 రోజున ఒలంపిక్ డే రన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఒలంపిక్ డే పురస్కరించుకొని ఈ నెల 19 న ఉదయం 6.30 గంటలకు వివేకానంద మినీ స్టేడియం జగిత్యాల నుండి ఒలంపిక్ డే రన్ నిర్వహించబడునని కన్వీనర్ డా .వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ రన్ లో జిల్లాకు చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు,క్రీడాకారులు, క్రీడాభిమానులు, జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల బాధ్యులు ,నగరం లోని వాకర్స్ ,విద్యార్థులు,క్రీడాధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు.

# పంట మార్పిడి తో రైతులకు అధిక లాభాలు: సీఎం రేవంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పంట మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక లాభాలను సంపాదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు...సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి అల్లిపూర్ గ్రామంలో రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ హాజరయ్యారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికలో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించ లేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్లు, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయలు, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు...వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటీ జెడ్పి సీఈవో నరేష్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, తహసిల్దార్, ఎంపీడీవో చిరంజీవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం ఆర్థిక చేయూత

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో దుబాయ్ వారధి సంఘం సభ్యులు పలువురి పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించి తమ ఉదారతను చాటారు. గ్రామానికి చెందిన బద్దినేపల్లి గంగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు, అలాగే గ్రామానికి చెందిన చింతకుంట రాజేందర్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి కుటుంబాలకు దుబాయ్ భారత సంఘం సభ్యులు అండగా నిలిచారు. గంగరాజు కుటుంబానికి రూపాయలు 15500, రాజేందర్ కుటుంబానికి 11000 రూపాయలు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్పుదశమంద వెంకటేశ్వర్లు, వాసరి రవి, మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరి నరేందర్,వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం, పల్లికొండ గోపి పల్లికొండ రాజశేఖర్, జుంబర్తి వసంత్, సుద్దాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాలలోని నవదుర్గ ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజలో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఆమె స్థానిక మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఇంకా ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, దేవి భక్తులు కుంకుమ పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు ఈ పూజ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షి ంచారు.

## మంత్రి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించి, సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .

## గాయత్రి అర్బన్ బ్యాంకు పాలక వర్గం ఎన్నిక

### ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలక వర్గం ఎన్నిక సోమవారం జరిగింది. ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ , సహాయ ఎన్నికల అధికారి, జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. కేంద్ర సహకార ఎన్నికల సంఘం ధృవీకరణ అనంతరం నూతన పాలక మండలి ఎన్నిక ఫలితాలను వెల్లడిస్తారు.

## రూరల్ సీఐ సుధాకర్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేత సతీష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ సుధాకర్ను ఎమ్మార్పీఎస్ నేతలు నక్క సతీష్ మాదిగ,బొల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజకవర్గ కో ఇంచార్జి పొడేటి సునీల్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో సమస్యల గురించి సతీష్ రూరల్ సీఐ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన రూరల్ సిఐ సుధాకర్ త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

## ప్రగతి విజ్ఞాన్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని ప్రగతి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియా పాఠశాలను సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రిబ్బన్ కట్ చేసి సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పాఠశాలను ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పిల్లలకు అత్యాధునిక విద్యా అందించాలని కరస్పాండెంట్ కొలిచాల శ్రీకాంత్ శర్మ ఉపాధ్యాయులకు సూచించారు పాఠశాల ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కరస్పాండెంట్ శ్రీకాంత్ శర్మ వారి కుటుంబ సభ్యులు పూల బొకే మెమెంటో అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్ గనవేని మల్లేష్ యాదవ్ సత్య నారాయణ పాలేపు వెంకటేశ్వర్లు శ్రీధర రాజ శేఖర్ బొద్దుల పోచ మల్లయ్య రాము శర్మ రాధ కృష్ణ రాఘవ శర్మ శీలం ప్రియాంక ప్రవీణ్ కొలముల శారదా రమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- 336 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని వేంపేట గ్రామ ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మండల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్తుందని, ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, తొందరగా నిర్మాణం పూర్తి చేసిన వారికి రూ.10,116/ల నగదు



బహుమతి అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రస్తుతం 336మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందచేశారు. ఈకార్యక్రమంలో బ్లాక్, మండల, కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, మాజీ జెడ్పిటీసీ ఆకుల లింగారెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు తొగిటి అంజయ్య, పాలెపు నీల, ఏనుగు భూలక్ష్మి ్మ, నాయకులు జుంబర్తి ఖాసీం, చిలివేరి దిలీప్ గౌడ్, బిజ్జరపు భూమాచారి, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, గూడూరి తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు డా .చిట్నేని రఘు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో జరిగిన విద్యుత్ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రఘు మాట్లాడుతూ..కోరుట్ల పట్టణ మెటుపల్లి రోడ్ లో గల బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో ఆదివారం విగ్రహాలను ఒక చోట నుంచి మరొక చోటికి తరలిస్తుండగా 33 కెవి విద్యుత్ వైర్లు తాకడంతో ప్రమాదం సంభవించడం చాలా బాధాకరం అని, విద్యుత్ఘాతంతో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా విచారణ చేసి, మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, భారతీయ జనతా పార్టీ తరపున కోరుతున్నామని పేర్కొన్నారు.

## మీసేవ నిర్వాహకులతో తహసీల్దార్ సమావేశం

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్‌ఎమ్మార్వో గుగ్గిళ్ల రమేష్ మండలంలోని మీసేవ నిర్వాహకులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ.. కుల, ఆదాయ, తదితర దృవీకరణ పత్రాలు అర్హులకు మాత్రమే జారీ చేస్తామన్నారు. భూభారతి రిజిస్ట్రేషన్లు చాలా జాగ్రత్తగా జరపాలన్నారు. ఏమైనా సందేహాలుంటే కార్యాలయంలో సంప్రదించి అప్లికేషన్లు, రిజిస్ట్రేషన్లు చేయాలని సూచించారు. అనంతరం నూతన ఎమ్మార్వోని మీసేవ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.



## రోడ్డు విస్తరణ చేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని వినతి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



రోడ్డు విస్తరణ చేసి ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టాలని పట్టణంలోని వెల్లుల్ల రోడ్డుకు వెళ్ళే మార్గంలో చిన్న బ్రిడ్జి దగ్గర గత 2, 3 సంవత్సరాల నుండి చాలా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. పరిసర ప్రాంత ప్రజల ధృష్ట్యా మెటుపల్లి నుండి వెల్లుల్ల వెళ్ళే మార్గం లో ఉన్న బ్రిడ్జి వెడల్పు పెంచగలరని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు సోమవారం వినతి పత్రం ఇచ్చిన పట్టణ 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల జాకీర్, ఖయూమ్, రాజగోపాల్ పాల్గొని వినతిపత్రం అందజేశారు. ప్రతి మంగళవారం వెల్లుల్ల ఎల్లమ్మ మొక్కులు చెల్లించే ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజాంబాద్ పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఎల్లమ్మ దర్శించుకొని, మొక్కులు చెల్లించడానికి వచ్చిన భక్తుల వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు బ్రిడ్జి వెడల్పు తక్కువగా ఉండడం వలన చీకట్లో వెళ్ళే వాహనాలు ప్రమాదాలకు గురిఅవుతున్నారు. బ్రిడ్జి వెడల్పు పెరిగిన యెడల ప్రమాదాలు జరిగే అవకాశం చాలా వరకు నివారించవచ్చును. మెటుపల్లి పట్టణ, మెట్పల్లి మండల పరిధిలోని పలు గ్రామాలు అధిక సంఖ్యలో మెట్పల్లికి వస్తు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు నిత్యం రద్దీగా ఉండే రోడ్డు మార్గం లో చిన్న బ్రిడ్జి ఉండడం వల్ల వాహనదారులు జీవులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు అదిక సంఖ్యలు నడపడం వలన రద్దీగా మారి ఇబ్బందులకు గురవుతున్నారు.

## రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభం

మెట్ పల్లి,ప్రభాతవార్త

:మండలంలోని వెల్లుల్ల, చౌలమద్ది గ్రామాల్లో రైతు వేధికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమం ప్రారంభమవగా..సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుండి రైతు నేస్తం కాన్ఫరెన్స్ ప్రారంభించగా..వివిధ శాఖల అధికారులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు సీఎం రైతు నేస్తం ద్వారా వివరించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, ఆర్.ఐ ఉమేష్, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మండల వ్యవసాయ అధికారి దీపిక, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ సంగు గంగాధర్, మారు మురళీధర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుత్బుద్దిన్ పాషా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## శుద్ధ నీటి సరఫరాకు చర్యలు

- మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో వర్షాకాలంలో శుద్ధ నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో త్రాగునీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకుల లోపల మున్సిపల్ కార్మికులు సోమవారం శుభ్రం చేయడం జరిగిందని డీఈ నాగేశ్వరరావు తెలిపారు. అలాగే 9వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించి, అక్కడ ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉన్నందున ఆ నీరును తొలగించి కూలర్లు బోర్ల పెట్టడం జరిగిందన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడంతో పాటు, ప్రతి వార్డులో త్రాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వేయాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని, ఫిల్టర్ బెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో వాటర్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని, వాటర్ ట్యాప్ కనెక్షన్ ఆన్లైన్ కానటువంటివి ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏఈ తిరుపతి, ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, టిఎంసీ సోమిడి శివ, ఆకుల నరసయ్య, ఎండి నిజాం, అశోక్ నరేష్, రమేష్, ఆర్పి లలిత, పట్టణ సమైక్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో భద్రతతో పాటు సురక్షితం

- మెట్‌పల్లి డిపో మేనేజర్ టి. దేవరాజ్

మల్లాపూర్, ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేటలో సోమవారం మెట్‌పల్లి టీజి ఆర్టీసీ డిపో మేనేజర్ టి దేవరాజు గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ప్రయాణంలో భద్రతతో పాటు సురక్షి త గమ్యాన్ని చేరవచ్చు అన్నారు. అలాగే ప్రైవేట్ వాహనాలను హైదరాబాదు లాంటి దూర ప్రయాణాలకు రెంటుకు తీసుకువెళ్తే కనీసం ఐదువేల రూపాయలు ఖర్చవుతున్నాయని అదే ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సులలో హైదరాబాద్ వెళ్తే ఒక్కొక్కరికి 400 నుండి 500 రూపాయలు టికెట్కు అవుతున్నాయన్నారు. నూతనంగా ఖానాపూర్ నుండి వయా ఆర్మూర్ హైదరాబాద్ కు లగ్జరీ బస్సు ప్రారంభించామని. ప్రయాణికులు ఈ బస్సును వినియోగించుకోవాలన్నారు. ఖానాపూర్ నుండి ఉదయము ఐదు గంటలకు వయా ఓబులాపూర్ మీదుగా మెట్‌పల్లి వచ్చి వయా ఆర్మూర్ నుండి హైదరాబాద్ వరకు నాన్ స్టాప్ గా వెళ్తుందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలకపై బిజెపి నాయకుల నిరసన

- మండల పరిషత్ ఎదుట బైఠాయింపు
- ఎంపీడీవో కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో జరిగిన అవకతవకలు నిరసిస్తూ మండల బిజెపి నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడే రమేష్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. అవినీతి ఇందిరమ్మ గ్రామ కమిటీలను వెంటనే రద్దు చేసి అర్హులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం ఆవాస్ యోజన కింద ప్రతి రాష్ట్రానికి అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతోనే ప్రతి రాష్ట్రానికి కూడా పెద్ద ఎత్తున ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట లక్షల రూపాయలు దండుకున్నారని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ ఇందిరమ్మ గ్రామ కమిటీలను నియమించారని మండిపడ్డారు. ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా లబ్దిదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తూ కొన్ని ప్రార్థన మందిరాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



చేశారని ఆరోపించారు. గ్రామంలో నిజమైన అర్హులను ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లలో జరిగిన అవకతవకలను వెంటనే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీవో రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వాజిద్ హుస్సేన్, సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్, సత్యనారాయణ, మల్లేష్, విగ్నేష్, దేవేందర్, నరసింహులు, పుల్యా శ్రీనివాస్ ,ప్రశాంత్, తోక స్వామి, దుర్గేష్, శ్రీధర్, దేవేందర్ యాదవ్, భాస్కర్, రాజేష్, ప్రశాంత్ రావు, సంతోష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

- జిల్లా ఎస్పీ బి గీతే మహేష్

సిరిసిల్ల టౌన్– ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ అన్నారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# క్షయ నిర్మూలనపై ఉచిత పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి క్షయ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర ఆవరణలో సోమవారము ఉచిత పరీక్షలు నిర్వహించారు. పలువురికి సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బిపి, షుగర్, రక్త హీనత, సుఖవ్యాధులు, హెచ్ ఐవీ, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. క్షయ వ్యాధి సంబంధించి 20 మంది అనుమానితులు నుండి తేమడ నమూనాలను సేకరించారు. 14 మందిని ప్రత్యేక వాహనంలో ఛాతీ ఎక్స్ రే కొరకు పెద్దూరు రేడియాలజీ హబ్ కు తరలించారు. వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు మండల వైద్యాధికారి డా. వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ వైద్యాధికారి రమేష్, యం.ల్.ఎ.పి అనూష, హేమ, హెల్త్ సూపర్వైజర్ సీత మహాలక్ష్మి, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ నాగరాజు, కౌన్సిలర్ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, ఏ.ఎన్.ఎం జ్యోతి, రాజేశ్వరి, అనసూయ లతోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం కమిటీ సభ్యులకు సన్మానం

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో ఇటీవలే ఎన్నుకోబడిన అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి శుద్ధి చేయడం జరిగింది. అనంతరం బహుజన గాయకులు బహుజన గర్జన గజ్జెల అశోక్ గ్రామస్తులు నూతన కమిటీ కి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణం పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొరె కరుణ రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బుచ్చగారి రాకేష్ గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, మాజీ అధ్యక్షులు నగరపు కృష్ణ, భూక్యా దేవేందర్, లింగంపల్లి శంకర్, గజ్జెల శ్రీనివాస్, భూమరాజు, నగరపు పోచయ్య, సంకూరి ఆనందం, గజ్జెల భూమరాజు, నగరపు దేవయ్య, లంక శంకర్, నలిమేటి నాగరాజు, దోమకొండ రాజయ్య, శంకర్, అశోక్, నర్సయ్య రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

వీర్నపల్లి ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాంలోనే ఉండదానికి ఇల్లులేని పేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందాని మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ అన్నారు సోమవారం రోజు మండల కేంద్రంలో లబ్ధిదారులు ఎర్రుగొండ ఉమవ్వ, ఎర్రుగొండ మధుకు మంజూరైన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షులు పెడతానపెల్లి చంద్రమోళి,జోగుల మంజుల కాంతయ్య, మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు,దేశరాజు కుమార్, బంజేపల్లి రాజాం,పొత్తూరి చిన్న రాజాం,జంగం మహేందర్, దేవానందం, నార్మెట శంకర్, పసుల బాబు,దార్ల నాంపెల్లి, మునిగే పోచయ్య, పొత్తూరి మహేష్,కత్తెరపాక,అశోక్ కారోబార్ శ్రీనివాస్ ఉన్నారు.

## వల్లంపట్లలో విద్యార్థుల ర్యాలీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని వల్లంపట్ల గ్రామములో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.నూతన విద్యా సంవత్సరం పురస్కరించుకొని పిల్లలను అంగన్‌వాడి పాఠశాలలో చేర్పించాలని టీచర్లు తల్లిదండ్రులను కోరారు. అంగన్ వాడి కేంద్రములో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, పౌష్టిక ఆహారం గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్‌వాడి టీచర్లు దొడ్ల రేఖ,చిత్ర రేఖ చిన్నారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని వంతడుపుల,సోమారంపేట గ్రామాలలో సోమవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. వంతడుపులలో 75 మరియు సోమారం పేటలో 38 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.ఎలాంటి భూ సమస్య ఐన పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.గత కొంత కాలంగా భూ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ సంతోష్ కుమార్, శశికుమార్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:



టౌన్ ప్లానింగ్ అధికారి అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడుస్తున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆరోపించారు. రామగుండం నగర పాలక సంస్థలో డివిజన్ల పెంపుదలలో భాగంగా డివిజన్ల పునర్ విభజన ఏకపక్షంగా జరుగుతుందని పేర్కొన్నారు. డివిజన్ల పునర్ విభజన సందర్భంగా కార్పొరేషన్ అధికారులు పారదర్శకంగా లేకుండా ఆశాస్త్రీయంగా పునర్ విభజన చేయడం పట్ల కొన్ని డివిజన్ల ఇండ్లు, ముఖ్యంగా దళిత సామాజిక వర్గ ఓటర్ల గల్లంతు అయ్యాయని తెలిపారు. దీనికి కారణం అయిన టౌన్ ప్లానింగ్ అధికారి అధికార పార్టీ నేతల కనుసన్నల్లో నడుస్తూ వారికి అనుకూలంగా చేస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేసి ఈ ప్రాంతం నుండి ఆ అధికారిని బదిలీ చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వినతి అందజేశారు. డివిజన్లో పునర్విభజన ఏక పక్షంగా జరుగుతున్న తరుణంలో మీరు వీటిని పరిశీలించి అందరికీ ఒకేలా న్యాయం జరిగేలా చూడాలని, రిజర్వేషన్లకు భంగం కలగకుండా దళితల పట్ల అధికారులు వివక్ష చూపకుండా సామాజిక న్యాయం జరిగేలా చూడాలని, లేని యడల అధికారులు తీరు మార కుంటే వారి ఇష్టానుసారంగా పునర్విభజన చేసి రిజర్వేషన్లకు భంగం కలిగిస్తే గౌరవ హై కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.

## లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం

నూతన అధ్యక్షురాలిగా పోగుల వకుళ, కార్యదర్శిగా ఆడేపు ఉష

గోదావరిఖని, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 202526 అధ్యక్షురాలిగా లయన్ పోగుల వకుళ, కార్యదర్శిగా లయన్ ఆడెపు ఉష, కోశాధికారిగా లయన్ సిహెచ్.మంజులు నియమితులయ్యారు. లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం అధ్యక్షురాలిగా పోగుల వకుళ నియామకం అయ్యారు. గోదావరిఖనిలోని లయన్స్ భవనంలో 3వ ఇన్‌స్టాలేషన్ వేడుకలో భాగంగా జిల్లా 320జి రీజియన్ 9, జోన్ 3 లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 202526కు అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ లయన్ ఎం.ప్రమోద్ కుమార్ రెడ్డి, పిఎంఐజెఎఫ్ జిల్లా జోన్ 2చెర్‌పర్సన్ (డి) 2చెర్ పర్సన్ లయన్ సోమారపు లావణ్య గవర్నర్ చేతుల మీదుగా లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 202526 అధ్యక్షురాలిగా లయన్ పోగుల వకుళ, కార్యదర్శిగా లయన్ ఆడెపు ఉష, కోశాధికారిగా లయన్ సిహెచ్.మంజులను నియమించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబెటిన్ కోశాధికారి లయన్ గాలిపల్లి వెంకట్, రామగుండం రీజియన్ చైర్మన్ (డి) లయన్ కె.రాజేందర్‌తోపాటు లయన్స్ జి.సునీత, కె.మంజూల, ఇ.మంజూల, వరలక్ష్మి తదితరులున్నారు.

## ఓదెల ఆలయ ఈవోకు కమిషనర్ నోటీసులు

ఓదెల ,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఈవోకు సమాచార కమీషనర్ తెలంగాణ నుండి నోటీసులు అందాయి ఓదెల మండల కేంద్రానికి చెందిన నాగపురి రవి 23/12/2020 21/10/2021 తేదీలలో చీకటి తోట ఆంజనేయస్వామి దేవాలయం, ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అలాగే శ్రీ రామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన భూముల వివరాలు దాని విస్తీర్ణం పాసుబుక్కులు అలాగే దేవాలయ శాశ్వత ఉద్యోగుల వివరాలు వారి జీతభత్యాలు లాంటి అంశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడగగా వారి నుండి సరైన సమాచారం లేకపోవడంతో అక్కడినుండి అసిస్టెంట్ కమిషనర్ కరీంనగర్ అలాగే డిప్యూటీ కమిషనర్ వరంగల్ సమాచారం కోరగా అక్కడ కూడా అదే పరిస్థితి కనిపించినట్లు తెలిపారు.దీంతో సమాచార కమిషనర్ తెలంగాణకు వివరాల అందించగా ఈనెల 23న కమిషనర్ ముందు హాజరుకావాలని దేవస్థానం ఈవోకు నోటీసులు జారీ చేశారు ఈవో వివరణ నోటీసులో విషయంపై అడగగా నిజమేనని న్యాయవాదుల ద్వారా కమిషన్ ముందు హాజరవుతామని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి

### దిష్టిబొమ్మ దగ్ధం

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఫార్ములాఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుట్రలు పన్నుతున్నారని అన్నారు బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇటువంటి కుట్రలకు బీఆర్ఎస్ నాయకులు భయపడబోరని అన్నారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్,జాగృతి మండల అధ్యక్షుడు జోంగోని వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరేష్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మెరుగు మణికంఠ,పిట్టల అరుణ్ కుమార్,మద్దూరి కుమారస్వామి,గడ్డం అజయ్,గడ్డం శ్యామ్, జీల రాజు వినయ్,కొంఢ్ర రవి తదితరులు పాల్గొన్నారు

## రైతు నేస్తం కార్యక్రమం

జూలపల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జూలపల్లి మండలంలో అబ్బాపూర్,వడ్కపూర్ రైతువేదికలకి కొత్తగా వీడియో. కాన్ఫరెన్స్ అనుసంధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,వైస్ చైర్మన్ కోమ్మ పోశాలు,పొన్నం రమేష్,మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, తహసిల్దార్ స్వర్ణ,ఎంపీవో అనిల్ రెడ్డి,ఎఈఓలు శ్రీవాణి,రాకేష్, పంచాయతీ కార్యదర్శులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం తో వీడియో కాన్ఫరెన్స్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 1031 రైతు వేదికల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావుతోపాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు ఆదిరెడ్డి, తహసిల్దార్ బషీరుద్దీన్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దనాయక్ దామోదర్ రావు, మీస సత్యనారాయణ, చిలుక సతీష్ , రాంరెడ్డి, సంపత్, అంజయ్య, సాయి, శ్రీనివాస్, మొగిలి, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాతంగి కాలనీలో అంగన్‌వాడి బడి బాట

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ మాతంగి కాలనీలో అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అక్షరభ్యాసం చేయించి, అనంతరం ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలపై తల్లులకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండున్నర నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు లలిత, స్వప్న తదితరులున్నారు.

## వకీలుపల్లి గనిని సందర్శించిన రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.మధుసూదన్ సోమవారం సందర్శించారు. ముందుగా సర్వే ప్లాన్ ద్వారా గనిలో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డి పని స్థలాలను, పని పరిస్థితులను, గని ఉత్పత్తి ఉత్పాదకతల గురించి సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డి పని స్థలాలను తనిఖీ చేశారు. ఉద్యోగులు పనిచేసేటప్పుడు ఎస్ఓపి, ఎస్ఎంపి రక్షణ సూత్రాలు పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట ఏజంట్ ఎ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్, సేఫ్టీ అధికారి రాం కుమార్, సర్వే అధికారి రహమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# దేశం లో వరి పండించడం లో తెలంగాణ నెంబర్ వన్

~రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

**చిగురుమామిడి,ప్రభాతవార్త:**





చిగురుమామిడి మండలం లో సోమవారం రోజున ఇందుర్తి, సుందరగిరి, చిగురుమామిడి గ్రామాల్లోని రైతు వేదికలలో కొత్తగా ఏర్పాటైన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడిన కార్యక్రమాన్ని ప్రారంభించిన్నట్లు వ్యవసాయఅధికారులు తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా నిధులను విడుదల చేశామని, రైతునేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ లో మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డితెలిపారు. 9రోజుల్లో 9 వేల కోట్లు రైతుభరోసా జమ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అనంతరం రైతులను ఉద్దేచించి సీఎం మాట్లాడుతూ రైతులకు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాలు,సన్నాలకుబోనస్, పనిముట్లు,యంత్రాలు, రుణాలు, రుణమాఫీలు అన్ని సక్రమంగా ఈ ప్రభుత్వం రైతులకు సకాలంలో అందజేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని 8 లక్షల 29వేల కోట్ల అప్పుల కుప్ప చేసి ప్రభుత్వాన్ని కోలుకోలేకుంట చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వ ఆగడాలను 18నెలల నుండి తిప్పి కొట్టుకుంటూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మానకొండూర్ ఎన్ శ్రీధర్, పాక్స్ చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి,తహసీల్దార్ ఎం రమేష్,ఎంపీడీఓ బి మధుసూదన్,ఎంపీవో బి రాజశేఖర్‌రెడ్డి, మినిస్టర్ ఓఎస్డి శ్రీనివాస రెడ్డి,మండల వ్యవసాయ అధికారి రాజులనాయుడు,విస్తరణ అధికారు లు అంజలి, సాయి,సతీష్, ప్రణయ్, తాజా,మాజీ ప్రజాప్రతి నిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పి. టి. సి. లో పోలీస్ కానిస్టేబుళ్ల 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**






తెలంగాణ రాష్ట్రంలో గతంలో వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఎంపికై వివిధ కారణాలతో శిక్షణకు వెళ్లలేని 91 మందికి 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ స్థానిక కరీంనగర్‌లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది.ఈశిక్షణకు ఎంపికైన వారిలో సివిల్ 25,ఏఆర్ 11,టీజీఎస్పీ 52, ఎస్పీఎఫ్ 01, ఐటీ అండ్ సీ 02. విభాగాలకు చెందినవారు ఉన్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కమీషనర్‌కు పీటీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించిన పోలీస్ కమీషనర్, పీటీసీ ఆవరణలో మొక్కను నాటి ఎస్పీ టీ పీసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, దేశంలోనే తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారని గుర్తుచేశారు. పోలీస్ శాఖలో ఎంపికవడం అదృష్టమన్నారు. పోలీసు అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసేందుకు లభించిన మంచి అవకాశమని అన్నారు. 9 నెలల పాటు అందించే ఈ శిక్షణను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఆయన సూచించారు. శిక్షణలో నేర్చుకునే అంశాలే రేపు సర్వీసులో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో రెండు సెమిస్టర్లుగా చట్టాలపై అవగాహనతో పాటు ఆయుధాలపై పట్టు సాధించేలా శిక్షణ అందిస్తారని వివరించారు. ముఖ్యంగా పోలీసులు వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకునే చర్యల పై కూడా శిక్షణ అందిస్తారని, వాటిని సమర్థవంతంగా అందిపుచ్చుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్‌ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ బి.మోహన్ (డీఎస్పీ), డీఎస్పీలు మల్లికార్జున్, మహేష్‌బాబు, శ్రీనివాస్, విజయపాల్‌రెడ్డి,గంగాధర్, శివరామయ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా ఉచితం : మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త :**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక రవాణా చేయడానికి వీలుగా టోకెన్లు ప్రభుత్వం జారీ చేస్తున్నట్టు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మానకొండూర్ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మఇళ్ల లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, ఆ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా లబ్ధిదారులకు ఇసుక టోకెన్లు అందజేస్తున్నమన్నారు.ఈ టోకెన్లను లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేశామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు.15వ విడతలో మానకొండూరు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు రూ.12,93,00 మంజూరు కాగా వాటిని చెక్కుల రూపంలో ఇప్పుడు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గతంలో మాదిరి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయాలను వెనువెంటనే మంజూరు చేస్తుందన్నారు. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్రచారి, మానకొండూర్ మార్కెట్ కమిటీచైర్మన్ ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సంపత్ గౌడ్, మండల నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, రేమిడి తిరుపతి,బుర్ర శ్రీకాంత్‌గౌడ్, కొండ్ర సురేష్, నరేష్ ,కనకంకుమార్, సహదేవ్, గుడాల మహేందర్, సాయి రి దేవయ్య, మడుపు ప్రేమ్ కుమార్, సంతోష్, నాగిశెట్టి రాజయ్య, తిరుపతి, వరహాల చారి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే ఉన్నత చదువుకు పునాది: డాక్టర్. అబ్దుల్ రఫే

**మానకొండూర్, ప్రభాతవార్త:**



ఆరోగ్యమే ఉన్నత చదువుకు పునాది అని డాక్టర్ అబ్దుల్ రఫే అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెల్ది ప్రభుత్వ హైస్కూల్లో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జూన్ 21 న జరుగబోయే ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు,టీచర్ కు యోగ పట్ల అవగాహన కల్పించారు. పిల్లలతో యోగ ఆసనాలు వేయించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శంకర్, వనజ, సురేఖ, గోవర్ధన్,వనిత, మజహర్,వెంకటేశ్వర్లు, యూనిస్ పాషా,రఘురాం శర్మ, వెంకటేష్, హరిప్రియ, ఆయుష్ దీపిక, హెల్త్ అసిస్టెంట్ సునీత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




# జాతీయస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌కు పారమిత విద్యార్థిని ఎంపిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి. సిృమిత రెడ్డి, అండర్ 17 బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా లో నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి,6వ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే పి. సిృమితరెడ్డిని, బాక్సింగ్‌కోచ్ ఎ. రామక్రిష్ణ ను పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు అభినందించారు.పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు,వినోదరావు,వి.యు.ఎం.ప్రసాద్,టి.యస్వి. రమణ, హనుమంతరావు, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్ లు హర్షం వ్యక్తం చేశారు.

# సి టి సి లో పోలీస్ అధికారులకు ఒక రోజు శిక్షణ

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ లోని వివిధ పోలీసు స్టేషన్ల యందు సెక్టార్ , ఇన్వెస్టిగేటింగ్ అధికారులగా విధులు నిర్వహిస్తున్న 35 మంది హెడ్ కానిస్టేబుల్ , ఏఎస్సైలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిగా విచ్చేసారు. ఈ శిక్షణలో భాగంగా ఫిర్యాదు అందుకోవడం నుండి ఎఫ్. ఐ. ఆర్.నమోదు , ఇన్వెస్టిగేటింగ్ విధానం , సాక్షియుల స్టేట్మెంట్ రికార్డు చేయడం , క్రైమ్ సీన్ ను సందర్శించుట , సాక్ష్యాధారాలు సేకరించుట , నేర ఒప్పుదల రికార్డు చేయుట, నిందితులను అరెస్ట్ చేయుట , ఈ సాక్షియ నందు నమోదు చేయడం మరియు సాక్షియులను రి రికార్డు చేయడం వంటి పలు అంశాలపై పూర్తిగా అవగాహనా కల్పించేలా శిక్షణ అందిస్తున్నామన్నారు.ఈ శిక్షణ ద్వారా అధికారులకు గల సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకమిషనరేట్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ , ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ , శ్రీనివాస్, సరిలాల్ , బిల్లా కోటేశ్వర్ తదితర అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 307 దరఖాస్తులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 307 దరఖాస్తులు వచ్చాయి.అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవోలు మహేశ్వర్,రమేష్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదిలీ చేశారు.

## వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమం ప్రారంభించిన ముఖ్యమంత్రి

### - రైతు వేదికలో వీక్షించిన రైతులు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలైనా రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ , రైతులకు గిట్టు బాటు ధర, సన్నాలకు బోనస్ లాంటి పథకాలను రైతునేస్తం ద్వారా రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీ నుండి సోమవారం హైదరాబాద్ లో ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినేందుకు మండలంలోని చల్లూరు, వీణవంక, వల్భాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. కాగా వీణవంక మండల కేంద్రంలో మండల తహశీల్దార్ అంబటి రజిత, వల్భాపూర్ లో ఎంపిడివో శ్రీధర్, చల్లూరు లో వ్యవసాయ అధికారి గణేష్ ల ఆధ్వర్యములో కార్యక్రమం నిర్వహించబడగా ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతులు హాజరై వీడియో కాన్ఫరెన్స్ తిలకించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పరిశీలకుడు రవి, విస్తరణాధికారులు రాకేష్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

### - మామిడాలపల్లిలో రెవెన్యూ సదస్సు...

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో సోమవారం జరిగిన రైతు రెవెన్యూ సదస్సు 125 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ అంబటి రజిత, డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్ లు తెలిపారు.

## న్యాయం చేయాలని పురుగుల మందు డబ్బాతో రహదారిపై ఆందోళన

చందుర్తి జూన్ 16 (ప్రభాతవార్త:



పంట చేనులోని కి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని న్యాయం చేయాలని రుద్రంగి పోలీసులకు ఫిర్యాదు చేసిన 45 రోజులు గడుస్తున్న పట్టించుకోవడం లేదంటూ రుద్రంగి గిరిజన తాండకు చెందిన గూగులోత్ తిరుపతి చందుర్తి బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై పురుగుల మందు డబ్బాతో కుటుంబం తో కలిసిరోడ్డుపై బైఠాయించి సోమవారం ఆందోళన చేశారు,రుద్రంగి మండలం బడి తండా కు చెందిన గగులోత్ తిరుపతి నాయక్ తన బావ భూక్య శరమన్ పంట చేనులోకి వెళ్లకుండా అడ్డు తగులుతున్నాడని గత 23న రుద్రంగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు,. పోలీసులు తమకు న్యాయం చేయకుండా బంధువులే కదా మాట్లాడుకోవాలని చెప్పారన్నారు, రెండు రోజుల క్రితం వర్షం పడడంతో చేను దున్నేందుకు ట్రాక్టర్ తీసుకువెళ్తే దారి లేదని వెనక్కి పంపారని,తిరిగి సోమవారం రుద్రంగి పోలీస్ స్టేషన్కు వెళ్తే పట్టించుకోకపోవడంతో చందుర్తి సీఐ ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. సిఐ వెంకటేశ్వర్లు వేములవాడ బందోబస్తు డ్యూటీలో ఉన్నాడని సిబ్బంది చెప్పడంతో దీంతో ఆవేశానికి లోనై తిరుపతి, అతని భార్య సుమలత అతని కుమారుడు మోక్షి త్, కూతుళ్ల మేఘన, మన్యశ్రీ, తల్లితోపాటు పురుగుల మందు డబ్బా పట్టుకుని చందుర్తి బస్టాండ్ ప్రాంతంలోని రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న చందుర్తి పోలీసులు హుటాహుటిన బస్టాండ్ ప్రాంతంకు చేరుకొని రైతు తిరుపతి నాయక్, అతని భార్య సుమలత చేతిలో ఉన్న పురుగుల మందు డబ్బా లాక్కున్నారు మంగళవారం ఉదయం సిఐ బడి తండాకు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆదర్శ ఉపాధ్యాయుడు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

బడి బాటలో భాగంగా జిల్లా ఉన్నత పాఠశాల పర్లపెల్లి, జిల్లా భూపాలపల్లిలో హిందీ పండిట్ గా పనిచేస్తున్న భానోత్ సత్య జ్యోత్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన కుమారుడు బానోతు సుశాంత్ నాయక్ ను జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు యందు 9వ తరగతిలో అడ్మిషన్ తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నా కున్న నమ్మకంతో నేను నా కుమారున్ని ఈ పాఠశాలలో జాయిన్ చేస్తున్నానని చెప్పారు. ఇంకా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాభివృద్ధి కోసం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం, విశ్వాసం పెంపొందించడంతో నేను ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు తీసుకున్న నిర్ణయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆ ఉపాధ్యాయున్ని అభినందించారు. గతంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఇద్దరు కుమారులు ప్రజ్వల్, ఆదర్శలను ఈ పాఠశాలలోనే జాయిన్ చేయడం జరిగింది.

## వావిలాల పి.హెచ్.సి ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఫార్మసీ రూమ్, ల్యాబ్, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్.సి.డి క్లినిక్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్.సి.డి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని, ఏసిఎఫ్ క్యాంప్ పెట్టి స్పూటం శాంపుల్స్ సేకరించాలని, అవసరం అనుకున్న వారికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద ప్రజలకు అవగాహన కల్పించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అబా కార్ట్స్ ను ఇంప్రూవ్ చేయాలని, ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ శ్రీధర్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సలహాదారును కలిసిన బీసీ సంఘం రాష్ట్ర నేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన బీసీ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు సోమవారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద ˘పూర్వకంగా కలిశారు. నియోజక ˘వర్గంలోని పలు అంశాలు, సమస్యలు ముఖ్యమంత్రి సలహాదారుని దృష్టికి తీసుకెళ్లినట్లు హన్మాండ్లు తెలిపారు. నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి సహకారం తో సిరిసిల్ల నియోజక వర్గంలో అభివృద్ధి పనులు, చేపడుతు సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు అమలు జరిగేలా చూడాలని వేం నరేందర్ రెడ్డి కి సూచించినట్లు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.




## సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు - ఏడిఏ సునీత

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



రైతులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకుని అధిక దిగుబడులు సాధించాలని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మూడవ విడతగా సిర్సపల్లి గ్రామంలో గల రైతు వేదికలో రైతులతో నేరుగా శాస్త్రవేత్తలు, అధికారులు మాట్లాడే వీలుగా వీడియో కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఇలా ఏర్పాటు చేసిన రైతు వేదికల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడి సందేశాన్ని అందించారు. అనంతరం వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకునేలా రైతు నేస్తం కార్యక్రమం ఉపయోపడుతుందని, ఈ అవకాశాన్ని సిర్సపల్లి క్లస్టర్ రైతులు వినియోగించుకోవాలని, ప్రతి రైతు మంగళవారం ఒక గంట సమయాన్ని రైతు వేదికలో వెచ్చించి సాంకేతిక పరంగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం హుజురాబాద్ చైర్మన్ కొండల్ రెడ్డి, పంచాయతి కార్యదర్శులు సంపత్, మంజుల, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రవి, రైతులు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన రైతులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల పరిధిలోని రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వావిలాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ని వీక్షించారు. రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించే శాస్త్రవేత్తలు అందించే సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేష్, ఏఈఓ అర్చన, వావిలాల గ్రామ పంచాయతి కార్యదర్శి రాము, మాజీ ఎంపిటిసి మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాను, రైతు సోదరులు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ శాఖ పరిధిలో చేపట్టి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

♦ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
♦ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



పంచాయతీరాజ్‌శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన 5 తహసిల్దార్ భవన నిర్మాణపనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్నచిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్‌బాబు, సిపిఓ రవీందర్, ఏవో శ్రీనివాస్, సంబంధితఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
రక్త దాతలకు జ్ఞాపికలు అందించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లాబ్యూరో, ప్రభాతవార్త:**



ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్త దాతలకు రెడ్ క్రాస్ సోసైటీ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆపదలో ఉన్నవారికి అత్యవసర చికిత్స నిమిత్తం అర్హత గల ప్రతీ ఒక్కరు రక్త దానం చేయాలని అన్నారు . సమయానికి రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా మూడు నెలలకొకసారి రక్త దానం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రపంచంలో ప్రాణాలకు మించిన విలువైన వస్తువు మరొకటి లేదని, అలాంటి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అంది పుచ్చుకోవాలని అభిప్రాయ పడ్డారు. అనంతరం రక్త దాతలను అభినందించారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సముద్రాల రాజ్ కుమార్, బెజ్జంకి నరేష్, నాగుల మల్లేషం, కొడపత్రి శివ, పెర్క శ్రీధర్ రావు, తాడిశెట్టి శ్రీకాంత్, ఈదునూరి శంకర్, శ్రావన్ గౌడ్, వెన్నం రవీందర్, కొండేటి రాజయ్య, కొయ్యడ శ్రీనివాస్, కడమంచి శివ, సాయి కిశోర్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ ఎంసి మెంబర్ ఎరబాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ పాంపటి శ్రీకాంత్, కంకటి శ్రీనివాస్, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ఐపీఎస్ విద్యార్థులు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**




రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 15,17 సంవత్సరాల బాలుర షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ లను ధనుష్, మణికంఠ అందుకున్నారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. క్రీడలతో మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్ ,మమత పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ1 జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పలువురు యోగా శిక్షకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ మాట్లాడుతూ ఆర్జీ1లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్‌లలో యోగ దినోత్సవం వరకు ప్రతి రోజు ఉదయం సామూహిక యోగాసానాలు నిర్వహించాలని, అలాగే అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించి ఉదయం ఫస్ట్ షిఫ్ట్ సమయంలో ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పించి అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కేటాయిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, సంక్షేమ అధికారులు రవీందర్, గణేష్, నాగరాజు, సాయి, యోగా శిక్షకులు రఘుసింగ్, లక్ష్మినారాయణ, లత, సుజాత, అన్నపూర్ణ తదితరులున్నారు.

## ఓసిపి 3లో 75 టన్నుల హైడ్రాలిక్ క్రేన్‌ను ప్రారంభించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో రూ.4.41 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 75 టన్నుల సామర్థ్యం గల హైడ్రాలిక్ క్రేన్‌ను ప్రారంభోత్సవం షావేల్ సెక్షన్‌లో సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య హాజరై క్రేన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో మెరుగైన ఉత్పత్తి సాధించడానికి అడిగిందే తడువుగా భారీ యంత్రాలను సమకూర్చుతున్న సంస్థ సిఅండ్‌ఎండి ఎన్.బలరాం, డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బొగ్గు ఉత్పత్తికి అధిక సామర్థంతో పనిచేసే యంత్రాలు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని, ఈ క్రేన్ ద్వారా నిర్వహణ పనులు మరింత వేగంగా, సురక్షితంగా పూర్తి చేయవచ్చని అన్నారు. ఈ క్రేన్‌ను నిష్ణాత్కులైన ఆపరేటర్ ద్వారా రక్షణతో పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, గని మేనేజర్ భారత్ కుమార్, సేఫ్టీ అధికారి పాపయ్య, కాలరీ ఇంజినీర్ వెంకట్ రావ్, షావల్ ఇన్‌చార్జ్ జనార్ధన్, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ్ జనార్ధన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి అజీజ్, ప్రాజెక్టు సెక్రెటరీ మహేందర్, రాజా సాగర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షునిగా బాలే శివప్రసాద్.


**కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన బాలే శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పాత్రికేయులు సొన్నాయి టెంకం చంద్రమోళి, రావి కోటేశ్వర్ లింగం, సిద్ధం సదానందం, వీరగోని రమేష్ గౌడ్, అనుముల అనంతరెడ్డి, మేకల మల్లేష్ యాదవ్, మెట్టు మధుకర్, శ్రీమంతుల కొండాల్, తదితరులు శాలువాతో సత్కరించి అభినందించారు.

## ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల లో శ్రీవాణి ప్రభంజనం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



ఇంటర్ ప్రథమ సంవత్సర ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో ఎంపీసీ,సీఈసీ గ్రూపుల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్లో కోమాకుల మనుజ 470 కు 466 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంకు సాధించింది. ఫస్ట్ ఇయర్ సీఈసీ లో 500 కు 460 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో నిలిచింది. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ ఒక గ్రామీణ డే స్కాలర్ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించడం చాలా సంతోషకరమని దీనికి సహకరించిన తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రేకులపల్లి సుష్మ ,ప్రిన్సిపల్స్ బాలసాని శ్రీనివాస్, బండారి కమలాకర్, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## కొమురయ్యకు నిత్యవసర సరుకులు అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని సింగరేణి సూపర్ బజార్‌లో పని చేస్తున్న తోటి కార్మికుడు, ప్రజా కళాకారుడు సంబోదు కొమురయ్య గత రెండు నెలల నుంచి పక్షవాతంతో బాధ పడుతున్నాడు. సోమవారం సింగరేణి సూపర్ బజారు సిబ్బంది కలిసి జనగామలోని కొంరయ్య ఇంటికి వెళ్ళి నిత్యావసర సరుకులు, తోటి సిబ్బంది దగ్గర వసూలు చేసిన నగదును కొంరయ్య కుటుంబానికి సింగరేణి సూపర్ బజారు ఇన్‌ఛార్జి వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి సిబ్బంది వెంకన్న, రాజయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## చోరి కేసులో నిందితుడు అరెస్టు

*గంగాధర,ప్రభాత వార్త..*



గంగాధర మండలంవెంకటయ్యపల్లి గ్రామంలో జూన్ 8న జరిగిన దొంగత్నన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. విచారణలో భాగంగా, జూన్ 13న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన అనంతరం వారిని జైలుకు తరలించారు. సోమవారం రోజున ఈ కేసు లో భాగంగా మరొక నిందితుడు పిట్టల అరవింద్, ఌ/ౢ అంజయ్య, రామారావు పల్లి గ్రామం, చందుర్తి మండలం వాసిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని జైలు కు తరలించారు ఈ ఆపరేషన్‌లో చొప్పదండి సీ ఐ ఏ. ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్ ఐ. బి. వంశీ కృష్ణ మరియుపోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కేసుకు సంబంధించి మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ ప్రదీప్ కుమార్ వెల్లడించారు. త్వరలోనే మిగిలిన నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## గోశాలకు గడ్డి విచారణ

*చొప్పదండి ప్రభాత వార్త,*



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ గోశాలకు గడ్డి వితరణగా అందజేసి భక్తుని చాటుకున్నారు ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన మార్కొండ సంజీవ్ మార్కొండ తిరుమల్ ట్రాక్టర్ గడ్డి కట్టలను గోశాలకు అందజేశారు వివరపు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి ఏ భాష్యం నవీన్ కుమార్ లకు గడ్డి కట్టలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ గో సంరక్షకులు కైరి మల్లేశం పలువురు భక్తులు పాల్గొన్నారు

## వ్యాయామం శక్తిని పెంచుతుంది

*ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,*

సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంటలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రెండు ఓపెన్ జిమ్ సెంటర్లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో,బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు..మంత్రి సీతక్క. జిల్లాలో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు.ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని,రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లి గురుకులంలో గెస్ట్ లెక్చరర్ కు దరఖాస్తు ఆహ్వానం

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండలం తాటిపల్లిలోని తెలంగాణ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను ఫిజికల్ డైరెక్టర్ అతిథి ఆధ్యాపక సిబ్బంది పోస్టు భర్తీకి ఆసక్తిగల అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, అభ్యర్థులకు డేమానిస్ట్రేషన్ నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో పాఠశాలలో అందజేయాలని కోరారు, ఇతర వివరాలకు 9866559701 సెల్ నెంబర్ లో సంప్రదించలన్నారు

## గంగాధర మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్.

*గంగాధర,ప్రభాత వార్త..*

గంగాధర మండలంలోని ప్రైమరీ పాఠశాలల్లో నాలుగవ తరగతి చదువుతున్న బాలబాలికలు స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కొరకు( ఆదిలాబాద్. కరీంనగర్. హకీంపేట్ )లలో అడ్మిషన్స్ కొరకు మండల స్థాయి ఎంపిక పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధర క్రీడా ప్రాంగణంలో తేదీ 18 జూన్ 2025 రోజున నిర్వహించబడును. విద్యార్థులు జనన ధ్రువీకరణపత్రం 01ౡసెప్టెంబర్ 2016 నుండి 31ౡ ఆగస్టు 2017 మధ్య జన్మించి మూడో తరగతి పూర్తిచేసి. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనుట కు అర్హులు అని మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తెలిపారు. పూర్తి వివరాలకు మండల ఖీబీనీ కార్యదర్శి బాబు శ్రీనివాస్ 9441700892 సంప్రదించగలరు.

## గుమ్లాపూర్ లో రెవెన్యూ సదస్సు

*చొప్పదండి ప్రభాతవార్త,*



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా రెవెన్యూ అధికారులకు సమర్పించారు మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రజలు భూ సమస్యలపై తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆధారాలున్న భూములకు న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జి మోహన్ రెడ్డి త్రీపాల్ సింగ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్మునిగాలా రాజేందర్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ కోలాపురి శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ దుంపల మోహన్, మాజీ సర్పంచ్ మండల లక్షి ౖ నర్సయ్య, మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ మాల మహానాడు చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు కూనమల్ల చంద్రయ్య గుమ్లాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు

## భూభారతితో సమస్యలకు పరిష్కార మార్గం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*

భూభారతితో సమస్యలకు పరిష్కార మార్గంమని కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తున్నారని, వాటిని పరిష్క రిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, సలీం, రమేష్, మల్లయ్య, రాజయ్య, భూమయ్య, బుచ్చన్న, సత్తన్న, శేఖర్, రవి రాములు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించాలి

*మల్యాల, ప్రభాతవార్త*



సొంత ఊరిలోనే ఉన్న ప్రభుత్వ బడిలోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధన, పిల్లల ఎదుగుదల, అభ్యాసన పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్, మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు అన్నారు, సోమవారం మల్యాల మండలం తకలపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ స్వప్న, ప్రధానో పాధ్యాయులు శంకరయ్య ఉపాధ్యాయ సుజాత శివకుమార్ గంగాధర చారి అంగన్వాడి టీచర్లు కటకం రజిత, మమత, బాబాయి పాల్గొన్నారు,

## భక్తురాలు పోగొట్టుకున్న పుస్తెల తాడును అప్పగించిన పోలీసులు

*మల్యాల, ప్రభాతవార్త*



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి దర్శనం కు వచ్చి కోనేరు వద్ద ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన సుజాత అనే భక్తురాలు తన మెడలోని పుస్తెలతాడు పోగొట్టుకుంది, దీంతో అవుట్ పోస్ట్ లో పోలీసులకు సమాచారం అందించారు, దీంతో ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాలింపు చేపట్టగా సోమవారం పట్టి మంగళసూత్రం కోనేరు సమీపంలోనే పోలీసులు గుర్తించి, ఈ మేరకు సదరు భక్తురాలు సుజాతను సోమవారం పిలిపించి తగిన ఆధారాలతో తిరిగి ఆమెకు పుస్తెలతాడును అందజేశారు, కార్యక్రమంలో ఏఎస్ఐ రమణారెడ్డి తోపాటు హోంగార్డులు రమేష్, అంజయ్య, తిరుపతి పాల్గొన్నారు

## వికలాంగులకు ఉపకరణాలకై దరఖాస్తుల ఆహ్వానం

*మల్యాల, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు ఉపకరణాలు అందజేసేందుకు అర్హత కలిగిన వ్యక్తుల నుండి ఆన్లైన్ లో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు, ఈనెల 18 వరకు మాత్రమే దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉన్నందున, తగు జాగ్రత్తలు తీసుకొని వికలాంగులు ఉపకరణాలకు దరఖాస్తు చేసుకోవాలని, సందేహాల నివృత్తికి హెల్ప్ లైన్ 155326 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు,

# కేటీఆర్‌ను విచారించడం రాజకీయ కక్ష సాధింపు చర్య

చందుర్తి, జూన్ 16: ప్రభాతవార్త:




ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదేపదే విచారణకు పిలవడం రాజకీయ కక్ష సాధింపు చర్యని బీఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు, ఏసీబీ కార్యాలయంలో సోమవారం కేటీఆర్ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో చెల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆదేశం మేరకు చందుర్తి మండలం నుండి పార్టీ శ్రేణులు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ ఆరు గ్యారంటీల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నోటీసులు, విచారణల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కి పాల్పడుతుందని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణిచివేయాలని చూస్తే ప్రజాక్షేత్రంలో బంగపాటు తప్పదని హెచ్చరించారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు దర్యాప్తు సంస్థలను కూడా ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడం, నోటీసులు జారీ చేయడం శోచనీయమన్నారు. సమర్థుడైన కేటీఆర్ ఫార్ములాఈ పోటీలను నిర్వ హిస్తే హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడ డాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు రు. హైద రాబాద్ కు తరలి వెళ్లిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ లు దప్పుల అశోక్, ఎనుగుల శ్రీనివాస్, మాజీ సెస్ డైరెక్టర్ సంటి బాపూరావు, నాయ కులు బైరగోని రమేష్, ఎండి ఇస్మాయిల్. ప్రసాద్, పోతారాజు తిరుపతి, మహేష్, వంశీ తదితరులు ఉన్నారు.

## రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్

**- ముఖ్యమంత్రి సందేశాన్ని తిలకించిన రైతులు**

చందుర్తి జూన్ 16 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో చందుర్తి, మర్రిగడ్డ, మూడపల్లి రైతు వేదికలలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జరిగింది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చందుర్తి, మర్రిగడ్డ, మూడపల్లి, రైతువేదిక లలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా రైతులు ముఖ్యమంత్రి సందేశం విన్నారు, రైతు భరోసా నిధుల విడుదల, రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను రైతులు వీక్షి ంచారు, ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ శాఖ ఏడిఏ రామారావు మండల వ్యవసాయ అధికారి అనూష, ఎంపీడీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు యోగేశ్వర్, రమ్య, శిరీష, శారద, ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దు

**▸డిపిఓ వీరబుచ్చయ్య**

ముత్తారం, ప్రభాతవార్త:

మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించవద్దని డిపిఓ వీరబుచ్చయ్య నర్సరీ



నిర్వహకులకు సూచించారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, శ్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నర్సరీ నిర్వహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ గోవర్ధన్, పంచాయతీ సెక్రటరీ బూర్ల రాజేందర్ తదితరులున్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదం

గోదావరిఖని, ప్రభాతవార్త:

అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని బిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఆరోపించారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం పరిధిలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయని, జీఓ ఎంఎస్ నెంబర్1 ప్రకారం అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొనసాగిస్తున్నాయని అన్నారు.

## రాజన్న సన్నిధిలో అభివృద్ధికి శ్రీకారం

**▸ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాటడారు. ఆదివారం నుంచి పట్టణంలో ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. 80 ఫీట్స్ రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నవంబర్ 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 8 మంది మంత్రుల సమక్షంలో 76 కోట్లతో ఆలయ విస్తరణ, 47 కోట్లతో రోడ్డు వెడల్పు కోసం, 35 కోట్లతో అన్న సత్ర నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 50 కోట్లు, 2025-26లో బడ్జెట్‌లో 100 కోట్లు రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సమాంతరంగా చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా పట్టణ అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. 30 సంవత్సరాలుగా ప్రజలు కోరుకుంటున్న రోడ్డు వెడల్పు, ఆలయ అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోతున్నామని తెలిపారు. వేములవాడ ఆలయాన్ని 4 ఎకరాల్లో విస్తరణ చేయడం కోసం శృంగేరి పీఠానికి 4 సార్లు వెళ్లి వారి సూచనలు, సలహాలు తీసుకొని ఆలయ అభివృద్ధిపై ముందుకు పోతున్నామని, భవిష్యత్‌లో కూడా రాజన్న ఆలయ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చిస్తామని అన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

ముత్తారం, ప్రభాతవార్త:



సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముత్తారం మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలని ముత్తారం, మైదంబండ, ఖమ్మంపల్లి క్లస్టర్ రైతు వేదికల్లో సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో రైతులు పాల్గొనగా సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి చేపట్టి తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జింక అనూష, ఎంపిడిఓ సురేష్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ఎఇఓలు మనీషా, హారిక, శ్రీలేఖ తదితరులున్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

ప్రభాతవార్త-కొనరావుపేట:



ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయులు గీతా భారతి అన్నారు సోమవారం కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోనిచలిమెడ జానకి దేవి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, అక్షరాభ్యాసం చేయించి విద్యార్థినీ విద్యార్థులకు పలకలు బలపాలు పాఠ్యపుస్తకాలు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక పీజు లు పెట్టవద్దని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు విద్యార్థిని విద్యార్థులకు సదుపాయాలు కలగజేస్తూ దుస్తులు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్ గుండమనేని మహేందర్ రావు, ఏఏపిసి చైర్మన్ సౌజన్య, విద్యార్థినీ విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

చందుర్తి, జూన్ 16: ప్రభాతవార్త:



చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎఫ్ఎల్ఎన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదవడం, రాయడం, లెక్కించడం వంటి ప్రాథమిక అభ్యసన నైపుణ్యాలను ఎఫ్ఎల్ఎన్ వండర్ బాక్స్ ద్వారా వివరించారు. ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ లీడర్స్ అండ్ న్యూమరస్ కార్యక్రమం ద్వారా వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఒక పీరియడ్ కేటాయించి విద్యార్థులను మంచి అభ్యాసకులుగా మార్చడం జరుగుతుందన్నారు. వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధించడం జరుగు తుందని, తల్లిదండ్రులు ఆలోచించే ప్రభుత్వ పాఠశాలకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, శ్రీధర్, రాజు, రమేష్, విద్యార్థులు,పాల్గొన్నారు.

## వార్తా కథనానికి స్పందన

**▸ శిథిలవస్థ భవనాన్ని పరిశీలించిన అధికారులు**

చందుర్తి జూన్ 16 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ సముదాయ భవనంలో ఆధార్ సెంటర్ శిఖలావస్థ భవనంలో కొనసాగుతుండగా ఈనెల 15వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో ఖి శిథిలావస్థలో మండల పరిషత్ సముదాయ భవనంఖి అనే వార్త ప్రచురణ కాగా స్పందించిన అధికారులు సోమవారం శిథిలావస్థ భవనాన్ని పరిశీలించారు, చందుర్తి ఎంపీడీవో ప్రదీప్, పంచాయతి రాజ్ డిఈ పవన్ కుమారి, ఏఈ వెంకటేశ్వర్లు భవనాన్ని పరిశీలించారు, ఈ భవనం పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరడంతో భవనానికి మరమ్మత్తులు చేపట్టడం కష్టంగా ఉందని, ఆధార్ కేంద్రాన్ని మరో చోటుకు తరలించాలని నిర్వాహకున్ని ఆదేశించారు.

# వ్యాపార విస్తరణలో ప్రాజెక్ట్‌ల్లో మరింత వేగం పెంచాలి

**అన్ని విభాగాల అధిపతులకు సిఅండ్ఎండి ఎన్.బలరాం హెచ్చరిక**

**28 రకాల విస్తరణ ప్రతిపాదనలపై సుదీర్ఘంగా సమీక్షించిన చైర్మన్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను, పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని, మందకొడిగా పనులు కొనసాగితే ఉపేక్షించేది లేదని సిఅండ్ఎండి ఎన్.బలరాం వివిధ విభాగాల అధికారులను హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సోమవారం నిర్వహించిన వీడియో సమావేశంలో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టిన సోలార్ విద్యుత్, పవన విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్, జియో థర్మల్ విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కీలక ఖనిజాల ఉత్పత్తి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ, సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్, భూగర్భ గనుల్లో కోల్ గ్యాసిఫికేషన్ తదితర 28 రకాల ప్రాజెక్టులు, పనులపై ఆయన సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.



కొన్ని ప్రాజెక్టులపై ఇప్పటికే ప్రాథమిక అవగాహనకు రావడం, కొన్ని పనుల పట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందని, మరికొన్ని పనులపై ఏజెన్సీల ద్వారా అధ్యయనం జరుగుతుందని, సింగరేణి సంస్థకు ఈ వ్యాపార విస్తరణ చర్యలు ఎంతో అవసరం కనుక ఈ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల వారు తమకు కేటాయించిన పనులపై వివరించగా ఆయన పనులలో జరుగుతున్న జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. మరో 10 రోజులకల్లా ప్రతీ పనిలో ప్రగతి కనిపించాలన్నారు. ఇకపై ప్రతీవారం బొగ్గు ఉత్పత్తిపైనే కాకుండా ప్రత్యేకంగా వ్యాపార విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల పట్ల సానుకూల ధోరణితో ఉన్నాయని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వ్యాపార విస్తరణ చర్యలు త్వరగా అమలులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఇంకా కేంద్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కార్యాలయాలు, క్వార్టర్ల పైన చేపట్టాల్సిన రూఫ్‌టాప్ సోలార్ పవర్ గురించి, కోల్‌వాషరీల ఏర్పాటు, హైడ్రాలిక్ కన్వేయర్ల ఏర్పాటు వంటి విషయాలపై లోతుగా చర్చించారు. సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణరావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డిఎం సుభాని, ఇంకా జిఎం సిపిపి ఎ.మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్‌వి.రాజశేఖర్ రావు, సింగరేణి థర్మల్ పవర్, సోలార్‌పవర్, రీసెర్చ్‌అండ్ డెవలప్‌మెంట్, సింగరేణి సివిల్, బిజినెస్ డెవలప్ మెంట్, తదితర 20శాఖల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడిగా సీపతి బానయ్య

మంథని, ప్రభాతవార్త:






మంథని పట్టణంలో ఫ్రెండ్స్‌క్లబ్‌కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీపతి బానయ్య, ఉపాధ్యక్షుడిగా మందల సత్యనారాయణ, కార్యదర్శిగా సువర్ణ గణపతి, సంయుక్త కార్యదర్శులుగా కొమరోజు శ్రీనివాస్, మల్క గోపాల్‌రావు, కోశాధికారిగా బిరుదు మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా రావికంటి సతీష్, మెండే రాజయ్య, నరెడ్ల శ్రీనివాస్, ఆకుల రాజ బాపు, గట్టు శివశంకర్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గంగాధర్ వ్యవహరించారు. ఫ్రెండ్స్‌క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు.

## ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలే నిజమైన హీరోలు

**ఆరోగ్యంగా ఉన్న ప్రతీ వ్యక్తి రక్తదానం చేయాలి**

**40సార్లు రక్తమిచ్చిన నరేష్‌కు జ్ఞాపిక అందించిన కలెక్టర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలే నిజమైన హీరోలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్నవారికి అత్యవసర చికిత్స నిమిత్తం అర్హత గల ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని 40సార్లు రక్తదానం చేసిన సీనియర్ జర్నలిస్టు బెజ్జంకి నరేష్ ను సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలోని తన చాంబరులో జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ, సమయానికి రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా మూడు నెలలకొకసారి రక్తదానం చేయవలసిన అవసరం ఉందని సూచించారు. ప్రపంచంలో ప్రాణాలకు మించిన విలువైన వస్తువు మరొకటిలేదని అలాంటి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. తోటివారి ప్రాణాలకు కాపాడుతున్న రక్తదాతలే నిజమైన హీరోలాని ఆయన స్పష్టం చేశారు. అనంతరం 40సార్లు రక్తదానం చేసిన బెజ్జంకి నరేష్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందనే అపోహ ఇప్పటికి సమాజంలో బలంగా నాటుకొని ఉందని, ఈ అసత్య ప్రచారం నుండి ప్రజలు బయటకు రావాలని కోరారు. క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల రక్తదాతల్లో కొత్త రక్తం వేగంగా తయారవ్వడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బి2 ఫౌండేషన్ ఆద్వర్యంలో ఇప్పటివరకు 670మందికి రక్తం అందించడం జరిగిందని నరేష్ వివరించారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:

మండలంలోని మల్యాల గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ అనుముల పోచయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో గణితము తెలుగు ఆంగ్లము బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. సంబంధిత సబ్జెక్టులలో గ్రాడ్యుయేషన్ బీఈడీ చేసి ఉండాలన్నారు. చివరి తేదీ ఈ నెల 19 వరకని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఈ నెల 21 న ఉంటాయన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చిన్నారుల సమగ్ర అభివృద్ధి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



అంగన్‌వాడీ కేంద్రాల్లోనే చిన్నారుల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఏరియా పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీ లో అమ్మ మాట అంగన్‌వాడీ బాటలో భాగంగా విద్యార్థులతో సోమవారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పాఠశాలల్లో కొత్త పాఠ్యప్రణాళిక రూపొందించడం జరిగిందని, పిల్లలకు నాణ్యమైన చదువుతోపాటు ఆటలు, పాటలు, కథలు, స్వేచ్ఛ, కలిపిస్తున్నామని, అలాగే ఉచిత భోజనం కూడా అందిస్తున్నామని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో రెండున్నర నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి, నైతిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి వికసించే విధంగా, పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించామని అన్నారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని, తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో కల్పిస్తున్న సేవలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, శైలజ, ఎల్.తార, కె.స్వప్న, పి.సునీత, అన్నపూర్ణ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ I పర్సనల్ డిపార్ట్‌మెంట్, సంక్షేమాధికారులతో సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ డిపార్ట్‌మెంట్, సంక్షేమాధికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఈ సమీక్ష జరిగింది. ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్స్‌లలో పని చేస్తూ గైర్హాజర్ అవుతున్న ఉద్యోగుల గురించి, సిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిరగ్, కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, తదితర అంశాలపై ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీందర్, గణేష్, నాగరాజు, సాయి, డిప్యూటి సూపరింటెండెంట్ వూట్ల దేవాచారి తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా ఎన్నికల్లో కీలక పదవుల్లో వార్త జర్నలిస్టులు

మంథని, ప్రభాతవార్త:







తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ పెద్దపల్లి జిల్లా శాఖ ఎన్నికల్లో పెద్దపెల్లి జిల్లా వార్త రిపోర్టర్లు కీలక పదవుల్లో బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా సహాయ కార్యదర్శిగా వార్త జిల్లా బ్యూరో ఇన్చార్జ్ గడ్డం రవీందర్, ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి ఆర్సి ఇంచార్జ్ మల్లేష్, మంథని ఆర్సి ఇంచార్జ్ కొమురోజు చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వీరిని పలువురు జర్నలిస్టులు అభినందించారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్‌లలో యోగా శిక్షణ బూట్ క్యాంపులు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్జీ 2 ఏరియాలోని జిఎం కార్యాలయంలో జిఎం బి.వెంకటయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులు యోగా సాధన చేశారు. అలాగే ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో యోగాను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యంతోపాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని వెచ్చించి యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు, ఎస్ఓటూ జిఎం ఎం.రాముడు, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, జిఎం ఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పైడి చింతలపల్లి గ్రామంలో ఈరోజు ప్రైమరీ స్కూల్ గ్రామపంచాయతీలో పేద విద్యార్థులకు సరస్వతి దేవుని పూజ చేసి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి, తర్వాత విద్యార్థులకు బుక్స్, పెన్సి, పంచినారు. ఈ సందర్భంగాధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి, మాట్లాడుతూపిల్లలకి పలు సూచనలు ఇచ్చి వారికి బిస్కెట్, ప్యాకెట్, చాక్లెట్ ప్యాకెట్, పిల్లలకి టై,బెల్టు ఇచ్చి పిల్లల్లో ఆనందం తీసుకురావడం జరిగింది,వారిచే స్కూల్ ఆవరణలో పచ్చని వాతావరణం లో హరితహారం ప్రోగ్రాం కూడా చేయించడం జరిగింది. మారుమూల ప్రాంతమైన పైడి చింతలపల్లి ఆ స్కూల్ చక్కటి ప్రోగ్రాం చేసుకోవడం జరిగింది, పాఠశాల హెడ్మాస్టర్ గంగారెడ్డికీ శాలు తో సన్మానం చేసి అభినందన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ వి పి ఇప్ప మల్లేశం,ట్రెజరర్ కట్ట రమేష్, సభ్యులు అక్కని పల్లి చంద్రయ్య, ఆర్.ఎం.పి డాక్టర్ కుమార్, ఊరి ప్రజలు మరియు మాజీ సర్పంచ్ బద్దం సంతోష్ రెడ్డి,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ,మరియు దొంగతుర్తి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, హెడ్మాస్టర్,గ్రామస్తులు పాక వెంకటేశం, బీసగోని సంజీవ్, బాపు,అశోక్, అంగన్వాడి టీచర్ రమ, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సంక్షేమం

### ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

ఎండపల్లి,ప్రభాతవార్త:

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సంక్షేమం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి అన్నారు,మండలంలోని కొండాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా తెలంగాణ రాష్ట్ర, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇంచార్జ్ ఎంపీడీవో నరేష్ కుమార్ ఇంచార్జ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో 26 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గౌతమి, పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,డి రాజిరెడ్డి జగిత్యాల ప్రముఖ వైద్యులు డాక్టర్ డి గురువారెడ్డి, గెల్లు శ్రీనివాస్ గాజుల విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యావ మైపాల్ రెడ్డి, లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు




## నీటి పారుదల శాఖలో కొలువు సాధించిన అంకతి ప్రియాంక

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని చెందోలి గ్రామానికి చెందిన అంకతి ప్రియాంక పట్టుదలతో చదివి జగిత్యాల నీటి పారుదల శాఖలో జూనియర్ టెక్నికల్ కొలువు సాధించారు.సోమవారం రోజున విధుల్లో చేరారు 2022లో నీటిపారుదల శాఖలో వెలువడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన రాత పరీక్షలో మెరిట్ సాధించి జూనియర్ టెక్నికల్ అధికారిగా ఎంపికయ్యారు. సోమవారం విధులలో చేరారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ,స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య అన్నారు.ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులతోపాటు పాఠ్యపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రకాల సౌకర్యాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాలలో అనుబంధాలు పుస్తకావిష్కరణ

■ ఎస్.ఐ. శీలం లక్ష్మణ్

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలోని నర్సింహుల పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న మల్లె వెంకట సుప్రజ రాసిన అనుబంధాలు కవితా పుస్తకాన్ని ధర్మారం ఎస్.ఐ. శీలం లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు ఉన్నాయని, ఉత్తమ బోధన చేసే అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలనున్నారు. తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ ప్రోత్సాహంతో సుప్రజ రాసిన పుస్తకం బాగుందని, ఇంత చిన్న వయసులోనే అద్భుతమైన కవిత్వం రాసిందని, తనను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థులు కూడా చదువుతోపాటు తమకు ఇష్టమైన ఇతర రంగంలో కూడా రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఎస్.ఐ చేతుల మీదుగా అందజేయడమైనది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగుల రవీందర్ అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని కవి, రచయిత అడిచర్ల సతీష్ కుమార్ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, రమేష్, ఆంజనేయులు, పుష్పలత, శ్రీనివాస చక్రవర్తి, భాస్కర్, రాం చంద్రారెడ్డి మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు,తహశీల్దార్, ఏ,అనిల్ కుమార్

ఎండపల్లి ,ప్రభాతవార్త:




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టం భూభారతి ఆర్ ఓ ఆర్ అమలులో భాగంగా రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సు(గ్రామ సభ)లు నిర్వహిస్తోంది, మండలంలోని పాత గూడూర్ గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు (గ్రామ సభ) ఇన్చార్జ్ తహశీల్దార్ ఎ.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగా రైతులు తమకు సంబంధించిన భూ సమస్యలను లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసు కున్నారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించి పరిష్కారంలో భాగంగా భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుందని గ్రామ రెవెన్యూ పరిధిలో 115 దరఖాస్తులు వచ్చాయని భూభారతి చట్టపరిధిలో ఉన్న భూ సమస్యల్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిష్కారం అవుతాయని భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ ఎ.అనిల్ కుమార్,గిర్ధవర్ అన్వేష్,జూనియర్ సహాయకులు మహేష్, సుమలత, సిహెచ్ సాయి కుమార్, రికార్డ్ అసిస్టెంట్ అనసూర్య,కంప్యూటర్ ఆపరేటర్ లు సిహెచ్ కరుణాకర్, ఇ.శ్రీధర్ ,రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు

## రాఘవపట్నంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఇటీవల సంక్షేమ శాఖల మంత్రి చేతులమీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేయగా మండలం లోని రాఘవపట్నం లో స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో పేద వర్గాల సంక్షేమ మే లక్ష్యంగా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్, ఏ ఎం సి డైరెక్టర్ ఊట్కూరి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కోలకాని జలంధర్, చిట్యాల శ్రీకాంత్ ,బోయపోతు రాజేశం, ఎండ్రి కాయల గంగాధర్ ,కొలకని అశోక్, కొలకని మల్లయ్య,ఇండ్ల లచ్చయ్య ,కుంబాల లచ్చిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పంచాయతి కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## ధాన్యం డబ్బులు చెల్లించని దళారీ

### పోలీసులను ఆశ్రయించిన బాధిత రైతులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసిన దళారీ డబ్బులు చెల్లించకపోవడంతో డబ్బులు ఇప్పించాలని బాధిత రైతులు పోలీసులను ఆశ్రయించారు .వివరాల్లోకి వెళితే మండలంలోని దట్నూర్ గ్రామానికి చెందిన రైతులు ధర్మారం మండలం కానంపల్లికి చెందిన ఓ దళారీ కి ధాన్యాన్ని విక్రయించారు. స్థానికంగా ఉన్న వ్యక్తుల పరిచయం తో ఎలాంటి అదనపు ఖర్చులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులను నమ్మించాడు. దళారి మాటలు నమ్మిన గ్రామానికి చెందిన 52 మంది రైతులు 24 వ్యాన్ల 54 లక్షల రూపాయల విలువ గల ధాన్యాన్ని దళారి కి విక్రయించారు. మొదటగా కొనుగోలు చేసిన 8 వ్యాన్ల ధాన్యం డబ్బులను వెంట వెంటనే రైతులకు చెల్లించాడు. దీంతో రైతులు ధాన్యాన్ని అతనికి విక్రయించారు. అప్పటినుండి దళారి డబ్బులు ఇవ్వకపోవడం గ్రామానికి రాకపోవడం ఫోన్ చేసిన స్పందించకపోవటంతో మోసపోయామని గ్రహించిన రైతులు ధాన్యం డబ్బులు ఇప్పించాలని గొల్లపల్లి ఎస్ ఐ చిర్ర సతీష్, ధర్మపురి సీఐ లను ఆశ్రయించినట్టు బాధిత రైతులు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**◗ జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త ;



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటో రియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# లాభ సాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**◗ఎమ్మెల్యే కవ్వంపెల్లి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి మండల రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి హాజరయ్యారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని,గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి,విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో ఒకప్పుడు రాష్ట్రం ఉందన్నారు.నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్,హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సి న దుస్థితి రాదని అన్నారు.రైతు భరోసా,రుణమాఫీ,ధాన్యం కొనుగోలు,ఉచిత విద్యుత్తు, రైతు బీమా,పరిహారం,బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని సూచించారు.సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు.పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని తెలిపారు.ప్రభుత్వం ప్రజల పక్షపాతి అని వారు పేర్కొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి....

**◗ వొడితల ప్రణవ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),
ప్రభాత వార్త:

రాష్ట్రంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామిని మాట తప్పకుండా, మడమ తిప్పకుండా బడుగు వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంవత్సరన్నర కాలంలో సబ్బండ వర్గాల ప్రజల మన్నలను పొందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుపుతున్న ప్రజా ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి, ఆశీర్వదించండి అంటూ సోమవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, కమలాపూర్ మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమాలతో పాటు వంగపల్లి, గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, రైతులు, అధికారులు కలిసి ప్రణవ్ తీలకించారు. సోమవారం హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదుకుందని అన్నారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాట ఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు. రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని, ఇవి రైతుల పెట్టుబడి సహాయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయారైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వమని అన్నారు. రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తౌటం ఝాన్సీ, డైరెక్టర్లు, మండల స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.





# హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**◗ ఎమ్మెల్సీ కవిత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికలలో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరచి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారుజగిత్యాలలోని నవాదుర్గ ఆలయం రెండో వార్షికోత్స వం సందర్భంగా సోమవారం స్థానిక మహిళలతో ఎమ్మెల్సీ కవిత కుంకుమపువ్వు జిల్లాలో పాల్గొన్నారు. సంప్రదాయబద్దంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులుఎమ్మెల్సీ కవితలో ప్రత్యేక పూజలు చేయించారు.అంతకుముందు ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూమా ఎంపీ దామోదర్ రావు ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు నవదుర్గ ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారు.. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో రూ.10 లక్షలు ఇచ్చారు, మొత్తం కోటి రూపాయలు ఆల అభివృద్ధికి అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వానాకాలం పంట సీజన్ మొదలైంది.. రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురుచేసుతున్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమేరైతు భరోసా ఇచ్చింది.. అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చింది.. మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి ఆన్నారు.నిరుడు యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా. రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి అని పేర్కొన్నారు అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరినీ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజలు గమనిస్తున్నారు అన్నారురైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసింది. పింఛన్లు పెంచలేదు.. మహిళలకు రూ.2,500 ఇవ్వలేదు.. ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసింది అన్నారు హామీల అమలు పై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని మా పార్టీ అధినేత కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు లకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోంది అన్నారు మొన్ననే కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్ ని విచారణ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుంది అన్నారు కేటీఆర్ ని ఏసీబీ విచారిస్తోందిమేం వేధింపులకు భయపడే వాళ్ళం కాదు.. కేటీఆర్ విచారణకు హాజరయ్యారు ఎప్పటికి న్యాయం గెలుస్తుంది అన్నారుకేటీఆర్ విచారణ సందర్భంగా ఈ ప్రభుత్వం తెలంగాణ భవన్ తాళం వేయడం దుర్మార్గం అన్నారు మా కార్యకర్తలు, నాయకులను బయటికి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణం అన్నారు మా పార్టీ లోపాలను సవరించుకుంటాం.. మా మీద ఎవరైనా దాడికి వస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటాం. ప్రతి రాజకీయ పార్టీ లలో లోపాలు ఉంటా యని మా పార్టీలో కూడా లోపాలు ఉన్నాయని వాటిని వెలికి తీసే ప్రయత్నంలో నాన్నని పేర్కొన్నారు. కుటుంబంలోని పార్టీలో గాని ఇలాంటి భేదభిప్రాయాలు లేవని పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటిలో ఏ ఒక్కటి అమలు చేయకపోవడం బాధాకరమని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు దరిచేరడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులు ఎండగడతామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దావసంత సురేష్, బి ఆర్ ఎస్ నాయకులు గట్టు సతీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్‌కు సర్జరీ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గత కొన్ని రోజులుగా శ్వాస సంబంధిత సమస్యతో పాటు తలనొప్పి, ముక్కుదిబ్బడ, సైనసైటిస్ తో బాధ పడుతున్నారని తెలిసి సర్జరీ కోసం,సోమవారం కరీంనగర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళారు.ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఎట్టకేలకు విజయవంతంగా ఎండోస్కోపీ నేసల్, సెప్టోప్లాస్టీ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు.ఇప్పటి వరకు ఉన్నతాధికారులు,వారి కుటుంబ సభ్యుల డెలివరీలు,మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం తెలిసిందే,అయితే విజయవంతంగా ఈ శస్త్రచికిత్స చేయడం పట్ల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.



# విద్యాశాఖ అధికారుల తనిఖీలు లేకనే ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల అమ్మకాలు

**పాఠశాల ఆవరణలోనే దర్జాగా పుస్తకాల అమ్మకం**

**పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య హై స్కూల్ ,గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌పైన చర్యలు తీసుకోవాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖని పట్టణ కేంద్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు కొత్త దందాకు తెరలేపాయని, ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులను చాలా రకాలుగా దోచుకుంటున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు సొంత ముద్రతో పుస్తకాల అమ్మకం పేరిట అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పేర్కొన్నారు. కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ఏకంగా పుస్తకాల దుకాణాలు తెరుస్తుంటే కొన్ని ప్రైవేటు పాఠశాలలు బుక్ స్టోర్లు, క్లాత్ స్టోర్లను కేంద్రంగా చేసి కమిషన్లు దండుకుంటున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు యాజమాన్యం చెప్పిన షాపుల్లోనే పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫామ్‌లు, ఇతర సామాగ్రిని వారు



కొనుగోలు చేయాలని షరతులు పెడుతున్నారని తెలిపారు. ఇలా ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలి గోదావరిఖని పట్టణంలో సంజయ్ గాంధీనగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ ప్రైవేట్ పాఠశాల, తమ పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నదని అన్నారు. అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య అని ప్రకటనలు చేస్తూనే పాఠ్యపుస్తకాల పేరుతో అదనంగా డబ్బులు వసూలు చేయడం తల్లిదండ్రులందరూ ఇతర పాఠశాలలకు ఈ పాఠశాలలకు తేడా ఏముందనే విమర్శలు లేకపోలేదని, ఇంత దర్జాగా గోదావరిఖని పట్టణ కేంద్రంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలు అమ్ముతుంటే రామగుండం ఎంఈఓ మాత్రం స్పందించడం లేదని పేర్కొన్నారు. గతంలో ఇదే బిల్డింగ్ లో



గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ పేరుతో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేదని చెప్పిన ఎంఈఓ ప్రస్తుతం ఇదే బిల్డింగ్‌లో నూతనంగా ప్రారంభించి కొనసాగుతున్న శ్రీ చైతన్య హైస్కూల్‌కు మాత్రం గత పది సంవత్సరాల ముందు నుండే ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు ఉన్నాయని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణలో పుస్తకాలు అమ్ముతున్నారని, వెంటనే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య హై స్కూల్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోకుంటే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి అట్లా శివకుమార్ విద్యాశాఖ అన్నారు.

# యోగా చేయడం వల్ల అనారోగ్యాలు దరి చేరవు : ఆయూష్ డాక్టర్ నిహారిక

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



యోగా చేయడం వల్ల అనారోగ్యం దరి చేరవని మానసికంగా,ఆరోగ్యంగా ఉంటామని ఆయుష్ డాక్టర్ నిహారిక అన్నారు.చీమండల కేంద్రంలోని



ప్రభుత్వఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రి ఆయుష్ డాక్టర్ నిహారిక బాలబాలికలకు సోమవారం యోగా తరగతులు నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నిహారిక మాట్లాడుతూ ప్రతీరోజూ యోగా చేయడం వల్ల అనారోగ్యాలు దరిచేరకుండా ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.మానసికంగా ఎంతోఉత్సాహంగా ఉంటామన్నారు.యోగా,నడకతో,మెడిటేషన్ తో విద్యార్థులలో ఏకాగ్రతపెరిగి చదువులో ఎంతో ముందుంటారు అన్నారు.ప్రతీరోజు క్రమం తప్పకుండా పిల్లలతోపాటు పెద్దలు,మహిళలు యువతీ యువకులు యోగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సునీత, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మీ,హెచ్ఈఓ శ్రీనివాస్, వినీత్,ఏఎన్ఎం సరోజన,ఆశలు మోనిక,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో ఆటలాడితే వదిలిపెట్టం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



విద్యార్థులతో ఆటలాడితే వదిలిపెట్టమని ఎబివిపి విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ అన్నారు. అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని చేసిన పోరాటంతో దిగివచ్చిన విద్యాశాఖ అధికారులు సోమవారం పాఠశాలకు నోటీసులు అంటించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్య్ పాఠశాలకు అనుమతి లేకపోవడంతో సంస్థ యాజమాన్యం స్థానికంగా ఐడియల్ పేరుగల పాఠశాలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. అయితే ఐడియల్ పాఠశాల ప్రంగణం మార్పు కాకముందే అడ్మిషన్లు తీసుకోవడం వివాదానికి దారితీసిందని తెలిపారు. పాఠశాలకు అనుమతులు లేకపోవడంతో విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఐడియల్ పేరుతో వెలిసిన పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుండి అడ్మిషన్లు స్వీకరించిందన్నారు. దీంతో విద్యాశాఖ అధికారులకు సమాచారమివ్వగా సిబ్బంది వచ్చి పాఠశాలకు నోటీసులు అంటించినారని తెలిపారు. పాఠశాలకు సీజ్ వేయకుండా కేవలం నోటీసులు అంటించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోబోమని అజయ్ హెచ్చరించారు. ఆయన వెంట విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నాయకులు ఎద్దిరాజు అజయ్, ఆకుల వంశీ, పూసాల మోహన్, అరవింద్, తదితర్లు పాల్గొన్నారు.

# 18న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను ఆర్టిజన్స్ కుటుంబాలతో పాల్గొని జయప్రదం చేయాలి

**పెద్దపల్లి జిల్లా జేఏసీ కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సమస్యను పరిష్కరించాలని ఈ నెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను ట్రాన్స్‌కో, ఎన్‌పిడిసిఎల్, జెన్‌కో ఆర్టిజన్ కార్మికులు కుటుంబాలతో పాల్గొని జయప్రదం చేయాలని పద్దపల్లి జిల్లా జేఏసీ కో ౯చెర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వము గాని, యాజమాన్యం పట్టించుకోకపోవడం వల్ల ఆర్టిజన్ కార్మికులు కుటుంబసభ్యులతో కలిసి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని గత ఎనిమిది నెలల నుంచి అనేక పోరాటాలు చేపడుతూ వస్తున్న ప్రభుత్వం, యాజమాన్యం స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సమ్మె చేయడం అనివార్యంగా మారిందన్నారు. ఈ నెల 18న ఆర్టిజన్ కన్వర్షన్ కోసం కుటుంబ సభ్యులతో కలసి చేపడుతున్న బహిరంగ సభా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. అయినా కూడా ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం, మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని బిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఆరోపించారు. సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం పరిధిలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయని, జీఓ ఎంఎస్ నెంబర్1 ప్రకారం అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొనసాగిస్తున్నాయని, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు చూపిస్తూ తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టి వేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తు తల్లిదండ్రుల వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం తక్కువవుతోందని, చట్టబద్ధంగా అనుమతులు లేని పాఠశాలలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, బాధ్యత లేని అధికారులపై విచారణ జరిపి చట్ట పరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# పెద్దపల్లి రూరల్ ఎస్ఐకి సన్మానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మల్లేష్‌కు పెద్దపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఓదెల శ్రీనివాస్, యూత్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిటవేన మోహన్ యాదవ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటవేన వినోద్ యాదవ్, 9వ వార్డు ఇన్‌చార్జీ నదీమ్ భాయ్, రెడ్డిమల్ల రమేష్, పొగాకుల సదయ్య, కనుకుంట్ల సదానందం, రామ్మూర్తి, రావుల ప్రమోద్, గోపాల్, సజయ్ తదితరులున్నారు .

# ధాన్యం డబ్బులు చెల్లించని దళారీ

**పోలీసులను ఆశ్రయించిన బాధిత రైతులు**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసిన దళారీ డబ్బులు చెల్లించకపోవడంతో డబ్బులు ఇప్పించాలని బాధిత రైతులు పోలీసులను ఆశ్రయించారు .వివరాల్లోకి వెళితే మండలంలోని దట్నూర్ గ్రామానికి చెందిన రైతులు ధర్మారం మండలం కానంపల్లికి చెందిన ఓ దళారీ కి ధాన్యాన్ని విక్రయించారు. స్థానికంగా ఉన్న వ్యక్తుల పరిచయం తో ఎలాంటి అదనపు ఖర్చులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులను నమ్మించాడు. దళారి మాటలు నమ్మిన గ్రామానికి చెందిన 52 మంది రైతులు 24 వ్యాన్ల 54 లక్షల రూపాయల విలువ గల ధాన్యాన్ని దళారి కి విక్రయించారు. మొదటగా కొనుగోలు చేసిన 8 వ్యాన్ల ధాన్యం డబ్బులను వెంట వెంటనే రైతులకు చెల్లించాడు. దీంతో రైతులు ధాన్యాన్ని అతనికి విక్రయించారు. అప్పటినుండి దళారి డబ్బులు ఇవ్వకపోవడం గ్రామానికి రాకపోవడం ఫోన్ చేసిన స్పందించకపోవటంతో మోసపోయామని గ్రహించిన రైతులు ధాన్యం డబ్బులు ఇప్పించాలని గొల్లపల్లి ఎస్ ఐ చిర్ర సతీష్, ధర్మపురి సీఐ లను ఆశ్రయించినట్టు బాధితులు తెలిపా